డెంగీ లక్షణాలతో బాలుడు మృతి

ప్రజాశక్తి - ఉరవకొండ

డెంగీ లక్షణాలతో చిన్నారి మృతి చెందిన సంఘటన ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దళిత రామాంజనేయులు, సుహాసిని దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె , రెండవ కుమారుడైన తనీష్(6) కొద్దిరోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. గత శనివారం రాకెట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించగా అక్కడ రక్త పరీక్ష కేంద్రం లేకపోగా ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. బాలుడిని పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ రెండు రోజులుగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.

తనీష్

కొరత లేదంటూనే కోత..!

రాష్ట్రంలో యూరియా కొరత లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కూడా చెబుతున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే మాత్రం కొరత స్పష్టంగా కనిపిస్తోంది. ఉన్న చోట కూడా రైతుకు అవసరమైనంత కాకుండా కోత పెట్టి..ఒక రైతుకు ఒక బస్తానే అన్న నిబంధన పెట్టారు. దీని అమలుకు గ్రామ స్థాయి వ్యవసాయ సంచాలకులను అమ్మకం కేంద్రాల వద్ద నియమించారు. ఒక బస్తా ఏ రకంగా సరిపోతుందని రైతు దీనంగా చూసే పరిస్థితి నెలకొంది. నగరంలో కొన్ని ఎరువుల దుకాణాల వద్ద యూరియా స్టాకుందని బోర్డులున్నాయి. తీరా రైతు ఆశగా వెళితే ఒక బస్తానే ఇస్తామని చెబుతున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని రొద్దం మండల రైతులు తమకు అవసరమైన యూరియాను కర్నాటక రాష్ట్రంలోని పావగడకు వెళ్లి ఆటోల్లో తెచ్చుకుంటున్నారు.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

- ◆ ఒక రైతుకు ఒక బస్తానే..
- ◆ యూరియా కోసం తప్పని తిప్పలు
- ◆ ఎలా సరిపోతుందంటూ రైతుల్లో నిరాశ
- ◆ పక్కరాష్ట్రం నుంచి తెచ్చుకుంటున్న రైతులు

ఏ పంటకు ఎంత అసరమన్నది అధికారుల లెక్కల్లోనే

ఏ పంటకు ఎంత యూరియా వాడాలన్నది జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో ఒక కరపత్రం వేసి ప్రచారం చేశారు. దీని ప్రకారం చూసుకుంటే వరికి హెక్టారుకు 250 కిలోలు వాడాలని సూచించారు. దీని ప్రకారం చూస్తే ఇప్పుడు వస్తున్న యూరియా బస్తా 48 కిలోలు అంటే ఐదు బస్తాలకుపైగా యూరియా ఒక హెక్టారుకు అవసరమవుతుంది. మొక్కజొన్నకు 327 కిలోలు అంటే ఆరున్నర బస్తా వరకు అవసరమవుతుంది. పత్తికి 175 కిలోలు మూడున్నర బస్తా, మిరపకు 260 కిలోలు అంటే ఐదు బస్తాలు, అరటికి అధికంగా 500 కిలోలు అంటే సుమారు పది బస్తాల వరకు యూరియ అవసరమవుతుంది. వేరుశనగకు 50 కిలోలు, జొన్నకు180 కిలోలు, పసుపుకు 200 కిలోలు వాడాలని కలెక్టరు జారీ చేసిన కరపత్రంలోనే పేర్కొన్నారు. కాని ఆచరణలో మాత్రం ఒక్క రైతుకు ఒక బస్తా అని కోత పెట్టడంతో అది ఎటు సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి ఈ ఏడాది ఖరీఫ్‌లో రెండు మాసాలు వర్షాలు సరిగా పడలేదు. ఆగస్టులో వర్షాలు అధికంగా వచ్చాయి. ఈ నేపథ్యంలో వేరుశనగకు బదులు ఎక్కువ మంది రైతులు మొక్కజొన్న వైపు మొగ్గు చూపారు. అదే విధంగా నీరు ఉన్న రైతులు అరటి సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ ఇద్దరు రైతులకు అవసరమైన యూరియా తగినంత అందుబాటులో లేదు.

కర్నాటకలో యూరియా కొనుగోలు చేసి ఆటోలో తీసుకువస్తున్న రొద్దం మండల రైతులు

రైతు సేవా కేంద్రాల్లో చాలా వాటిల్లో నో స్టాక్?

ఎరువుల పంపిణీని సాధారణంగా రైతు సేవా కేంద్రాలు, రిటైలు డీలర్లు , ప్రాథమిక సహాకార సంఘాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుంది. ఇందులో అత్యధికంగా గ్రామాల్లోనే రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ జరిగేది. అనంతపురం జిల్లాలో చాలా రైతు సేవా కేంద్రాల్లో స్టాకు ఉండటం లేదని రైతులు వాపోతున్నారు. అనంతపురం జిల్లా కేంద్రం ఆనుకుని ఉన్న మండల కేంద్రాల్లో మాత్రమే యూరియా కొంత వరకు లభిస్తోంది. తక్కిన కేంద్రాల్లో శింగనమల, కళ్యాణదుర్గం తదితర ప్రాంతాల్లో యూరియా దొరకడం లేదు. అధికారులు మాత్రం గతం కంటే ఈసారి ఎక్కువగా కేటాయింపులు చేసినట్టు చెబుతున్నారు. ఈ ఏడాది 26839 మెట్రిక్ టన్నులు అనుకుంటే అంతకంటే ఎక్కువే జిల్లాకు వచ్చిందని చెబుతున్నారు.

కర్నాటక నుంచి తెచ్చుకుంటున్న రైతులు

రొద్దం : మండల రైతులను యూరియా కొరత పీడిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రయివేటు దుకాణాలలో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకటి రెండు పాకెట్లు కూడా కర్నాటక రాష్ట్రం పావగడ నుంచి ఆటోల్లో దిగుమతి చేసుకుంటున్నారు. పంట ఎదుగుదలకు, పంట కంకి దశలో ఉన్నప్పుడు యూరియా తప్పని సరి కావడం తో రైతులు ద్విచక్ర వాహనాలలో, ఆటోలలో కర్నాటకకు వెళ్లి యూరియా కొనుగోలు చేసుకుని వస్తున్నారు. మండల వ్యాప్తంగా వందల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగుచేసిన నేపథ్యంలో యూరియా తప్పనిసరి అయింది. ఇక్కడ అందుబాటులో లేకపోవటంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

కోటలు దాటుతున్న మాటలు

హిందూపురం : యూరియా విషయంలో ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నా క్షేత్రస్థాయిలో ఎరువులు మాత్రం కనిపించడం లేదు. హిందూపురం డివిజన్ లో ఐదు మండలాల్లో 28.714 హెక్టార్ల వ్యవసాయ భూమి ఉంటే అందులో కేవలం 10200 హెక్టార్ల భూమిలో మాత్రం రైతన్నలు వివిధ పంటలను వేశారు. ఆ పంటలకు సుమారు 2000 టన్నుల యూరియా అవసరముంటే ఇప్పటివరకు ప్రభుత్వం సగం సైతం సరఫరా చేయలేకపోయింది. దీంతో రైతన్నలు తాము వేసిన పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక అయోమయంలో పడ్డారు. ఈ క్రాప్ లింక్ చేసి ప్రతి రైతుకు అవసరం మేరకు యూరియాను అందిస్తామని అంటున్నారు. అయితే హిందూపురం డివిజన్ వ్యాప్తంగా ఇప్పటి వరకు 15 శాతం మాత్రమే ఈ-క్రాప్ చేశారు.ప్రభుత్వం పేర్కొన్న విధంగా చూస్తే క్షేత్రస్థాయిలో మాత్రం రైతులకు ఒక బస్తా యూరియా దక్కడమే కష్టంగా మారింది. స్థానిక వ్యవసాయ అధికారులు 2వేల టన్నుల అవసరముందని ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తే అందులో కేవలం 950 టన్నుల యూరియా మాత్రమే ఇప్పటివరకు హిందూపురం డివిజన్ కు సరఫరా అయింది. వచ్చిన యూరియాను రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ సహకార సంఘాలు ద్వారా పంపిణీ చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. డివిజన్ వ్యాప్తంగా 56 రైతు సేవ కేంద్రాలు ఉంటే ఇందులో కేవలం హిందూపురం రూరల్ మండలం చౌలూరు, కగ్గళ్ళు,

చలివెందల రైతు సేవా కేంద్రాల్లో మాత్రం యూరియా అందుబాటులో ఉంది. ప్రభుత్వ పంపిణీ కేంద్రాల్లో యూరియా నిలువలు లేకపోవడంతో రైతులు ప్రైవేట్ దుకాణాల వైపు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొంది. రైతు సేవ కేంద్రాల్లో యూరియా పంపిణీ చేయాలంటే తప్పనిసరిగా రైతుల వేలు ముద్రలను తీసుకోవాల్సి ఉంది. ఇటువంటి వేలిముద్రలు తీసుకోకుండా యూరియా పంపిణీ చేయడంతో పక్కదారి పట్టిందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రైతు సేవ కేంద్రాలతో పాటు ప్రభుత్వ సహకార సంఘాలలో చాలాచోట్ల ఈ పాస్ యంత్రాలు లేవు. దీంతో రైతుల పేర్లు ఆధార్ నెంబర్లు రాసుకొని ఎరువులను అందించారు. గ్రామాల్లో పలుకుబడి ఉన్న నాయకులు చెప్పినట్లు గానే సిబ్బంది ఎరువులు పంపిణీ చేసినట్లు తెలుస్తుంది. దీంతో సామాన్య రైతులకు ఒక బస్తా యూరియా అందడం కూడా గగనం అయింది.

ప్రయివేటు దుకాణాల్లో నిల్వలపై కన్పించని తనిఖీలు

హిందూపురం డివిజన్ వ్యాప్తంగా హిందూపురం పట్టణంలో 2, లేపాక్షిలో 2, గోరంట్లలో 3 ఎరువుల దుకాణాలు ఉన్నాయి. యూరియాకు విపరీతమైన డిమాండ్ నెలకొనడంతో ఇది అదునుగా వ్యాపారులు సాధారణ ధరపై రూ.300 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. బస్తా యూరియాను ప్రభుత్వం రూ.275 అందిస్తుండగా, ప్రైవేట్ వ్యాపారులు రూ 500 రూపాయలకు యూరియాను విక్రయిస్తున్నారు. ప్రవేట్ దుకాణాల్లో నిలువలు అమ్మకాలపై విజిలెన్స్ బృందాలను ఏర్పాటు చేశామని అధికారులు చెప్తున్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు. దుకాణాల్లో ఎంత పరిమాణంలో యూరియా ఉండాలి, ఎంత ఉందనేది లెక్కలు బయటకు రావడం లేదు. పెద్ద మొత్తంలో యూరియా పక్కదారి పట్టిందన్న ఆరోపణల నేపథ్యంలో దీనిపై అధికారులు కనీసం విచారణ చేయడం లేదు. ప్రవేట్ దుకాణాలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేస్తే అసలు డొంక కదిలే అవకాశాలు ఉన్నాయి.

అవసరం మేరకు నివేదికలు అందించాం

హిందూపురం డివిజన్ వ్యాప్తంగా నివేదికలను సిద్ధం చేసి ఎంత అవసరం ఉందని నివేదికలను ఉన్నతాధికారులకు ఇవ్వడం జరిగిందని వ్యవసాయ శాఖ ఎడి కృష్ణయ్య తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా 28,714 హెక్టార్ల వ్యవసాయ భూమి ఉందన్నారు. ఇందులో 10.200 హెక్టార్ల లలో రైతన్నలు మొక్కజొన్న, వరి, వేరుశనగ, కంది తదితర పంటలను వేశారన్నారు. ఈ పంటల కోసం 2వేల టన్నుల యూరియా, 900 టన్నులు డిఏపి, 4 టన్నులు ఎంఒపి, 250 టన్నుల కాంప్లెక్స్ అవసరముందని వివరించామని తెలిపారు. అయితే ప్రభుత్వం నుంచి తమ శాఖకు 950 టన్నుల యూరియా, 100 టన్నులు డిఏపి, 146 టన్నుల ఎంఒపి, 174 టన్నుల కాంప్లెక్స్ ఇప్పటివరకు సరఫరా అయిందని మిగిలినది వచ్చిన వెంటనే రైతులకు అందిస్తామని చెప్పారు.

అమెరికా టారిఫ్‌ల పెంపునకు వ్యతిరేకంగా
6న జిల్లా వ్యాప్తంగా నిరసనలు

ప్రజాశక్తి అనంతపురం కలెక్టరేట్

అమెరిరా టారీఫ్‌ల పెంపునకు నిరసనగా ఈనెల 6వ జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలకు, నిరసనలకు వామపక్షాలు పిలుపునిచ్చాయి. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, సిపిఐ యంయల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, సిపిఐ యంయల్ పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖరరెడ్డి, ఎస్ యు సి ఐ సి జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర మాట్లాడుతూ భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50శాతానికి పెంచుతూ అమెరికా ప్రకటించడంతో మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందరన్నారు. ఆక్వా, టెక్స్‌టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయన్నారు. ఏటా సుమారు 2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులు మనరాష్ట్రం నుంచి ఎగుమతి అవుతున్నాయన్నారు. రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోని రొయ్యలు, చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారన్నారు. గార్మెంట్స్, టెక్స్‌ట్కెల్స్ రంగాలలో స్పిన్నింగ్ మిల్లుల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి ఎసరు వస్తోందన్నారు. ఇందులో అత్యధికులు మహిళా శ్రామికులున్నారన్నారు. మన ఎగుమతులపై సుంకం పెంచి మరోవైపు అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తుల్ని పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని, రష్యా నుండి ఆయిల్ కొనుగోలు ఆపాలని షరతులు పెడుతోందన్నారు. అమెరికా వీసాలకు నిబంధనలు కఠినతరం చేయడం, కాలపరిమితిని తగ్గించడం, జరిమానాలు విధించడం వంటి కారణాలతో ఎన్నో ఆశలతో ఉన్నత విద్యనభ్యసించిన విద్యార్థుల కలలు పేకమేడల్లా కూలిపోతున్నాయనిఇప్పటికే అమెరికా వెళ్లినవారి పరిస్థితి కూడా ఆగమ్యగోచరంగా ఉందని అన్నారు. ఇన్ని విధాలుగా ట్రంప్ సర్కారు భారత ప్రయోజనాల్ని, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నా కేంద్రంలోని మోడీ సర్కారు కిమ్మనకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు టిడిపి కూటమి కూడా ఏమాత్రం ప్రయత్నించకపోవడం శోచనీయమన్నారు. మన దేశ ప్రయోజనాలు కాపాడేందుకు, సార్వభౌమత్వ పరిరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలబడాలని డిమాండ్ చేస్తూ, అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 6న జిల్లా కేంద్రం, మండల, పట్టణ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని వామపక్ష పార్టీలు పిలుపునిస్తున్నాయన్నారు. ప్రజలు విరివిగా పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.

సంఘీభావం తెలుపుతున్న వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు

క్షమాపణ చెప్పకపోతే బుద్ధి చెబుతాం

ఎమ్మెల్యే 'గుమ్మనూరు'కు ప్రజాసంఘాల నాయకులు హెచ్చరిక

ప్రజాశక్తి-గుత్తి

ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డిపై దుర్భాషలాడిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే బుద్ధి చెబుతామని సిపిఎం, సిపిఐ, బీఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు హెచ్చరించారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో కౌలు రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరంగయ్య, బీఎస్పీ నాయకుడు గద్దల నాగభూషణం, సిపిఐ మండల కార్యదర్శి జి.రామదాసు, సిఐటియు మండల కార్యదర్శి వి.నిర్మల మాట్లాడుతూ గుత్తి మండలంలోని బేతాపల్లి గ్రామంలో సోలార్ కంపెనీ కోసం సేకరిస్తున్న రైతుల భూముల పరిశీలనకు వెళ్లిన రైతు సంఘం నాయకులపై ఎమ్మెల్యే జయరామ్ అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు బెదిరింపులకు దిగడం తగదన్నారు. రైతుల పక్షాన నిలవాల్సిన ఎమ్మెల్యే సోలార్ కంపెనీ పక్షాన నిలవడం సిగ్గుచేటు అన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో సమస్యలు తాండవిస్తున్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గుత్తిలోని గాంధీ విగ్రహం నుంచి రైల్వే వంతెన వరకు రహదారి గుంతలమయమైందన్నారు. ఆయా గుంతల్లో వెళ్లలేక పాదాచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో తీవ్ర తాగునీటి సమస్య నెలకొందన్నారు. 15 రోజులకోసారి తాగునీటి సరఫరా చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే చొరవ తీసుకుని ఆయా సమస్యలను పరిష్కరించాల్సింది పోయి సమస్యలను తెలుసుకునేందుకు వచ్చిన నాయకులపై రుసరుసలాడటం సమంజసం కాదన్నారు. ఎమ్మెల్యే ఇప్పటికైనా రైతుల పక్షాన నిలబడి వారికి నష్టం జరగకుండా న్యాయం జరిగేలా తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం.మల్లేష్, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, సిఐటియు నాయకుడు సి.రమేష్, ఐద్వా మండల, అధ్యక్ష, కార్యదర్శులు రేవతి, ఎన్.రేణుక, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, నాయకుడు చందు, సిపిఐ నాయకులు వెంకటరాముడు, రాజు యాదవ్, నజీర్, మహముదా, బీఎస్పీ నాయకులు బి.వెంకట కొండయ్య, ఎం.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు నుంచి ముగ్గురికి రాష్ట్రస్థాయి అవార్డులు

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు విశ్వ విద్యాలయంలోని ముగ్గురు ఆచార్యులకు యూనివర్సిటీ బెస్ట్ టీచర్స్ అవార్డులు వరించాయి. జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ సీనియర్ బి.ఈశ్వర్‌రెడ్డి, కెమికల్ ఇంజినీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎస్.శారద, మెకానికల్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.ఓంప్రకాష్‌కు అవార్డులు దక్కాయి.

ఎస్.శారద

బి.ఈశ్వర్‌రెడ్డి

బి.ఓంప్రకాష్

గురుపూజోత్సవం సందర్భంగా అమరావతిలో నిర్వహించే కార్యక్రమంలో సిఎం చంద్రబాబుతో ముగ్గురు ప్రొఫెసర్లు అవార్డులతోపాటు ప్రశంసాపత్రాలు అందుకోనున్నారు.

సాంకేతిక విజ్ఞానం అందిపుచ్చుకోవాలి

జెఎన్‌టియు రిజిస్ట్రార్ ఎస్. కృష్ణయ్య

సమావేశంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ కృష్ణయ్య

ప్రజాశక్తి- అనంతపురం

కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి దోహదం చేస్తాయని జెఎన్‌టియు రిజిస్ట్రార్ ఎస్. కృష్ణయ్య పేర్కొన్నారు. అనంతపురం జెఎన్‌టియు, ఉన్నత విద్యాశాఖ, బీసీడీఈ, యూనిసెఫ్, విగ్యన్ ఆశ్రం సంయుక్తంగా మూడు రోజు పాటు నిర్వహించిన ట్రింకరింగ్ ల్యాబ్ వర్క్ షాపు గురువారం ముగిసింది. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య చెన్నారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణయ్య మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ యువ విద్యార్థులలో నైపుణ్యాలను, ఆవిష్కరణను, మార్గదర్శకతను పెంపొందించడానికి దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులకుకోసం, నూతన ఆవిష్కరణలు, సాంకేతికతలు గురించి అవగాహన పెరుగుతుందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక విజ్ఞానం ఎప్పటికప్పుడు విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. ఇది యువతలో ఆలోచనాశక్తిని ప్రోత్సహించి, భారతదేశాన్ని "ఇన్నోవేషన్-ఆధారిత ఆర్థికవ్యవస్థగా" మలచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడానికి కృషి చేసిన వారిని బిసిడిఇ సెక్రెటరీ, సిఇఒ ఆచార్య దేవ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. వసుంధర, బిసిడిఇకోఆర్డినేటర్ డాక్టర్ జే. శ్రీనివాసులు, యూనిసెఫ్ కన్సల్టెంట్ సుదర్శన్, విజ్ఞాన్ ఆశ్రం ప్రతినిధులు పవన్, వెంకటేష్, రమేష్ , జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు, భోధన, భోధనేతర సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు,

సిఎం సభా ఏర్పాట్లు పరిశీలన

సిఎం సభా ఏర్పాట్లు పరిశీలిస్తున్న నాయకులు

హెలీప్యాడ్ స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

ఈనెల 10న అనంతపురం నగరంలో నిర్వహించనున్న సిఎం సభా ఏర్పాట్లను టిడిపి రాష్ట్ర, జిల్లా నాయకులు గురువారం పరిశీలించారు. ఈనెల 10న సూపర్ సిక్స్- సూపర్ హిట్ విజయోత్సవ సభ టిడిపి అనంతపురం నగరంలో నిర్వహించనుంది. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా జరుగుతుండగా రాష్ట్ర, జిల్లా నాయకులు వీటిని పరిశీలించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నాయకులంతా ఈ సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి, సురేంద్రబాబు, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుంటూరు మేయర్, టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ రెండేళ్లలో తొలిసారి రాష్ట్రస్థాయి కార్యక్రమం జిల్లా కేంద్రంలో జరుగుతోందన్నారు. 10వ తేదీన నిర్వహించే ఈ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా ఎమ్మెల్యేలంతా వస్తారన్నారు. ఈ సభను పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తామని దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. నిన్నటి వరకు సూపర్ సిక్స్ పథకాలపై వైసీపీ దుష్ప్రచారం చేసిందని.. ఇప్పుడు హామీల అమలు తర్వాత కొత్త విష ప్రచారాలకు తెరలేపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత అంటూ ప్రచారం మొదలు పెట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ విధంగా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారో దేశమంతా చూస్తోందన్నారు. ఈ సభ ద్వారా తాము ఏం చేశామన్నది దేశం మొత్తం తెలిసేలా చెప్తామన్నారు. రాయలసీమ వాసుల కోరిక మేరకు అనంతపురం జిల్లాలో సభ నిర్వహిస్తున్నట్లు అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ ఈ సభ విజయవంతం చేయడం తమ బాధ్యత అని అన్నారు. అలాగే ప్రజలకు కూడా పెద్ద ఎత్తున తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు ఫిరోజ్ అహ్మద్, మోహన్ కుమార్, సంగా తేజస్విని, వడ్డే భవాని, నెట్టెం బాలకృష్ణ, డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కొండన్న టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హెలిప్యాడ్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాటు కోసం అధికారులు స్థలపరిశీలన చేశారు. గురువారం ఉదయం నగరంలోని అనంతపురం - బెంగుళూరు జాతీయ రహదారిలో టాటా మోటార్స్ ఎదురుగా ఉన్న, ఉలవచారు రెస్టారెంట్, నెక్సా షోరూమ్ పక్కనున్న పలు స్థలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా మ్యాప్ ద్వారా ఆయా స్థలాల వివరాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, డీఎస్పీ శ్రీనివాసులు, సిఐ వెంకటేష్ నాయక్, ఆర్అండ్‌బి ఎస్ఈ మురళీకృష్ణ, ఈఈ రాజగోపాల్, తహశీల్దార్ హరికుమార్, మండల సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ఎస్‌విజిఎం డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి రాష్ట్రస్థాయి అవార్డు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

కళ్యాణదుర్గం ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కోనంకి శ్రీధర్‌ను రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. ఉత్తమమైన సేవలు అందించిన శ్రీధర్ ప్రతిభ, ఔన్నత్యాన్ని పలువురు హర్షిస్తున్నారు. బెళుగుప్ప మండలం దుద్దేకుంటకు చెందిన వెంకటేశులు, ఉషా దంపతుల కుమారుడు శ్రీధర్ కోనం 2012లో ఎపిపిఎస్‌సి నిర్వహించిన డిఎల్ నోటిఫికేషన్ పరీక్షలు రాష్ట్రస్థాయిలోనే 6వ ర్యాంకు సాధించి 2013 జనవరి 1వతేదీన అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాలలో తన ఉద్యోగం ప్రస్థానాన్ని ప్రారంభించారు. అక్కడ 10ఏళ్లపాటు పని చేసిన ఆయన అందరి మన్ననలు పొందారు. 2023 నుంచి తాను బిఎ డిగ్రీ చదివిన కళాశాలలోనే అధ్యాపకులుగా పని చేశారు. అధ్యాపకుడిగా పని చేస్తూనే పూర్వ విద్యార్థులను సమీకరిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేశారు. ఎన్‌ఎస్‌ఎస్ పిఒగా, పిఆర్ఒగా విద్యార్థులకు చదువుతోపాటు సేవారంగాల్లో విద్యార్థులను జాతీయ సమైక్యత శిబిరాలకు పంపారు. వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళాలు రూ.65,123ను సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూపంలో అందించినందుకు 2024 ఆగస్టు 15న మంత్రి పయ్యావుల కేశవ్‌తో ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. తనకు వచ్చిన ఈ అవార్డును గురుపూజోత్సవం సందర్భంగా యావత్ గురువులకు అంకితం చేస్తున్నట్లు శ్రీధర్ తెలిపారు.

ఆత్మకూరు ఉపాధ్యాయురాలికి..

ఆత్మకూరు : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో పని చేస్తున్న బయాలజీ ఉపాధ్యాయురాలు సంకేపల్లి శైలజకు రాష్ట్రస్థాయి అవార్డు వరించింది. ఈ సందర్భంగా ఎంఇఒలు నరసింహారెడ్డి, రామాంజనేయులు ఉత్తమ టీచర్ శైలజను అభినందించారు. రాష్ట్రస్థాయి అవార్డు రావడం పాఠశాలకే గర్వకారణమని కొనియాడారు.

6న ఆలయ హుండీ లెక్కింపు

ఉరవకొండ : మండల పరిధిలోని పెన్నఅహోబిలంలో వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీలను ఈనెల 6న దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో లెక్కించనున్నట్లు ఆలయ ఇన్‌ఛార్జి ఈవో తిరుమలరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హుండీ లెక్కింపులో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించి హాజరుకావాలని కోరారు.

బదిలీల్లో మతలబు..!

ఈఈ, ఎస్ఈ సంతకాలు లేకుండానే కమిషనర్‌తో సంతకం - ఇంజినీరింగ్ సెక్షన్ సూపరింటెండెంట్ గుమస్తాపై ఎస్ఈ ఆగ్రహం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇటీవల ఓ ఉద్యోగి బదిలీ, రిలీవ్ వ్యవహారం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఇందులో పెద్దఎత్తున మతలబు చోటు చేసుకుందనే విమర్శలు ఉన్నాయి. ఇంజినీరింగ్ సెక్షన్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి గుమాస్తాలు సరెండర్ చేసిన డిఈ దాక్షాయినిని ఇక్కడే కొనసాగించేలా ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ సిఫార్సు లెటర్‌పై విభాగానికి చెందిన ఎగ్జిక్యూటివ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ సంతకాలు లేకుండా నేరుగా కమిషనర్‌తో సంతకాలు చేయించారు. ప్రస్తుతం ఈ వివాదం కార్పొరేషన్‌లో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. నిబంధనల ప్రకారం ఇంజినీరింగ్ విభాగపు ఉన్నతాధికారులతో సంబంధిత ఉద్యోగికి సంబంధించిన ఏ అంశంపై అయినా నిబంధనల మేరకు లెటర్లు పంపాల్సి ఉంటుంది. ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ ఉత్తర్వుల మేరకు ఉద్యోగోన్నతిపై వచ్చిన డీఈ స్రవంతిని వారం రోజుల క్రితం విధుల్లోకి తీసుకున్నారు. బదిలీపై వచ్చిన ఉద్యోగి వారి స్థానంలో ఉన్న వారు ఎవరైనా డీమ్డ్ టు రిలీవ్ కావాల్సి ఉంటుంది. ఈ మేరకు సూపరింటెండెంట్ ఇంజినీర్ సరెండర్ లేఖను పంపిన తర్వాత డిఈ దాక్షాయినిని వేతనాల బిల్లు చేయరు. విధుల్లో చేరిన స్రవంతి వేతనాల బిల్లు చేస్తారు. పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సి ఉత్తర్వులను ధిక్కరిస్తూ దాక్షాయిని ఆగస్టు 30వ తేదీన ఎమ్మెల్యే సిఫార్సు లేఖను సంపాదించారు. దానిని ఇంజినీరింగ్ సెక్షన్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కుళ్లాయప్పల ద్వారా సెక్షన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ రాజశేఖర్ దృష్టికి తీసుకెళ్లకుండా నేరుగా కమిషనర్ బాలస్వామి ద్వారా దాక్షాయిని లేఖను పబ్లిక్ హెల్త్ ఈఎన్సీకి పంపినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం సూపరింటెండెంట్ ఇంజినీర్ రాజశేఖర్ దృష్టికి రావడంతో సెక్షన్ సూపరిండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కుళ్లాయప్పలపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని సస్పెండ్ చేస్తానని హెచ్చరించినట్లు సమాచారం.

గతంలో ఒకసారి డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆయన స్థానంలో మరొకరిని మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్ నియామకాలు జరిపిన 10రోజులపాటు బాధ్యతలు అప్పగించకుండా కొనసాగిన వైనంపై కలెక్టర్ వినోద్ కుమార్ కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో హడావుడిగా కమిషనర్ బాలస్వామి డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లును రిలీవ్ చేశారు. అప్పటి డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు డీమ్డ్‌టు రిలీవ్ కాకుండా అక్రమంగా బిల్ కలెక్టర్ల ఉద్యోగోన్నతులు చేపట్టడం ద్వారా లక్షలాది రూపాయలు అవినీతికి పాల్పడ్డారన్న విమర్శలు వ్యక్తం అయ్యాయి. బదిలీ వ్యవహారాలలో ప్రభుత్వ ఆదేశాలను అమలుపరచకుండా ప్రజాప్రతినిధులు పాలన వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ వ్యవహరించటం పాలన వైఫల్యాలు కిందకి వస్తాయని ఉద్యోగ వర్గాల అభిప్రాయపడుతున్నాయి. ఇప్పటికే రెవెన్యూ శాఖలో నెలల తరబడి ఫైళ్లు పెండింగ్‌లో ఉంటూ బియాండ్ ఎస్ఎల్‌లో ఉండటంవల్ల సిటిజన్ ఛార్టర్ ప్రకారం పెండింగ్‌లో ఉంచిన ఉద్యోగి దరఖాస్తు అందిన 15 రోజుల తర్వాత రోజుకు 50 రూపాయలు వంతన పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే 200 టైటిల్ ట్రాన్స్‌ఫార్మర్లు మ్యుటేషన్లు బియాండ్ ఎస్ఎల్ఎఫ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. కార్పొరేషన్‌లో చేయాల్సిన ప్రజా సంబంధిత పనులు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నా ఒక ఉద్యోగి మూడు నెలలకుపైగా సరెండర్ పేరుతో డ్రామాలాడుతూ పబ్బం గడుపుతుండడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. దీనివల్ల అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణాలకు జారీ చేసే బిల్డింగ్ ప్లాన్లు అనుమతుల ఫీజులకు గండిపడుతోంది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి ఉద్యోగుల బదిలీ, రిలీవ్ అంశాల్లో నెలకొన్న చిక్కుముడులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ ఉద్యోగ వర్గాలు కోరుతున్నాయి.

నైపుణ్య శిక్షణ తరగతులు

అనంతపురం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ తరగతులు ఎంతో దోహదపడతాయని ఐసిటి అకాడమీ అధినేత ఎస్.దినకర్ సూచించారు. స్థానిక కక్కలపల్లి వద్ద ఉన్న శ్రీవాణి డిగ్రీ ,పిజి కళాశాలలో ఇన్ఫోసిస్ కంపెనీ ఈ కామర్స్‌పై గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి, విద్య అంతరం తొలగించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ వనజమ్మ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలకు ఇలాంటి శిక్షణ తరగతులు ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిటి టెక్నికల్ రత్నాకర్, సాఫ్ట్ స్కిల్స్ జగదీష్ కుమార్ రాజా, కోఆర్డినేటర్ నాగప్రమోద్, మెంటార్స్ నర్మద, స్వప్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ గోడౌన్‌కు చేరిన యూరియా

సొసైటీ వద్ద ఉన్న యూరియా లారీ

యల్లనూరు : మండల కేంద్రంలోని సహకార సంఘం ఎడిసిసి సొసైటీకి గురువారం యూరియా చేరింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మధు మాట్లాడుతు సొసైటీ గోడౌన్‌కు 12 టన్నుల యూరియా వచ్చినట్లు తెలిపారు. మరో రెండు, మూడు రోజుల్లో రైతు భరోసా కేంద్రాలకు యూరియా వస్తుందన్నారు. ప్రతిరైతుకూ యూరియా అందుబాటులో ఉంటుందని వివరించారు.

అంగన్వాడీలకు సన్మానం

అనంతపురం : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అర్బన్ ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒలు అనురాధ, హేమలత ఆధ్వర్యంలో అంగన్వాడీలు జమున, పార్వతిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ తమను గర్తించి సన్మానించినందుకు సిడిపిఒలకు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్వాడీలను సన్మానిస్తున్న దృశ్యం

అవార్డు ఉపాధ్యాయులు, విద్యార్థులకు అంకితం

అనంతపురం సిటీ : తనకు వచ్చిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు అంకితమని జిల్లా సాధారణ పరీక్షల మండలి సెక్రటరీ గంధంనేని శ్రీనివాసులు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ తాను కళ్యాణదుర్గంలోని శ్రీకరం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్నానన్నారు. తాను ప్రధాన ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి పాఠశాల విద్యాభివృద్ధి, పాఠశాల ప్రాంగణ అభివృద్ధికి, విద్యార్థులకు సౌకర్యాల కల్పనకు ఎంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు.

'ఫ్రీడమ్ ప్లాన్' గడువు పొడిగింపు

రాయదుర్గం : భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బిఎస్ఎన్ఎల్ ఆగస్టు 1వతేదీ నుంచి ప్రవేశపెట్టబడిన ఫ్రీడమ్ ప్లాన్ గడువు సెప్టెంబర్ 15వ తేదీ వరకూ పొడిగించినట్లు సంస్థ అనంతపురం బిజినెస్ ఏరియా ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ షేక్ ముజీబ్‌పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రూపాయితో రోజుకు 2 జిబి డేటా, 100 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత వాయిస్ కాల్స్ నెలరోజులపాటు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ ప్లాన్ వచ్చాక జిల్లాలో 12 వేల మంది సబ్‌స్రైబర్లు చేరినట్లు తెలిపారు.

6న టిడిపి సమావేశం

రాయదుర్గం : ఈనెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనపై చర్చించేందుకు శనివారం రాయదుర్గంలోని సీతారామాంజనేయ కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించనున్నట్లు విప్ కాలవ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున సమావేశానికి టిడిపి మండల నాయకులు, పట్టణ నాయకులు, అనుబంధ విభాగాల సభ్యులు, మహిళలు హాజరుకావాలని కోరారు.

వన్యప్రాణుల పరిరక్షణ దినోత్సవం

కళ్యాణదుర్గం రూరల్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం వన్యప్రాణుల పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.హర్షలత మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ మానవాళికి ఎంతో అవసరమన్నారు. కావున వన్యప్రాణులను సంరక్షించడం మనందరి బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శేషయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ పి.సూర్యనాగిరెడ్డి, జంతుశాస్త్ర విభాగధిపతి చాముండేశ్వరమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.రవిశంకర్, తెలుగు అధ్యాపకురాలు ఎంటి జోష్న, శ్యాం ప్రసాద్, ఆంగ్ల అధ్యాపకురాలు కవిత, జువాలజీ అధ్యాపకురాలు ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ సిఇఒ తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న జెడ్పీ సిఇఒ

ఆత్మకూరు : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సిఇఒ శివశంకర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా నిధులు, వినియోగం, రికార్డుల నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. తర్వాత ప్రభుత్వ పథకాల అమలు, వాటి ప్రగతి నివేదికలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.లక్ష్మీనరసింహా, డిప్యూటీ ఎంపిడిఒ కామక్క, ఎఒ నాగ కిష్టయ్య, మండల పరిషత్ సిబ్బంది శ్రీనివాసులు, ప్రభాకర్, రంగనాథ్, జిల్లా పరిషత్ అధికారులు నాగరాజు, ఏకాంబరం, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్‌గా దండు శ్రీనివాసులు

ప్రజాశక్తి-శింగనమల

శింగనమల నియోజకవర్గ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మార్కెట్ యార్డు ఛైర్మన్ పదవి కేటాయించినందుకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు కృతజతలు తెలిపారు.

మభ్యపెడుతున్న 'సూపర్ సిక్స్'

నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త సాకే శైలజానాథ్

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

సమావేశంలో మాట్లాడుతున్న సాకే శైలజానాథ్

ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెడుతున్నారని నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త సాకే శైలజానాథ్ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలంఉత్తుత్తి సూపర్ సిక్స్ అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ముఖ్యంగా హెచ్ఎల్‌సి నుంచి రైతులకు విడుదల చేయాల్సిన నీరు ఒక సంవత్సరం పంట కాలం అయిపోయినా విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలోని సమస్యలపై గ్రామగ్రామాన పార్టీ బాధ్యులు ఇంటింటికీ వివరించాలన్నారు. ఇకపోతే హామీల అమలుతోపాటు రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9వతేదీన వైసిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు. ర్యాలీకి దాదాపు 5వేల మంది వచ్చే విధంగా ప్రణాళికలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భాస్కర్, వైసిపి బుక్కరాయసముద్రం, శింగనమల మండల కన్వీనర్లు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, పూల ప్రసాద్, సర్పంచు పార్వతి, వరికూటి కాటమయ్య, పూల నారాయణస్వామి, చికెన్ నారాయణస్వామి, పూల రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయుడు గొర్తి వెంకటస్వామి

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

ఉపాధ్యాయుడు గొర్తి వెంకటస్వామి ఎక్కడ పనిచేసినా పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం ఈయన అనంతపురం మండల పరిధిలోని కక్కలపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన పలు విషయాలను ప్రజాశక్తితో పంచుకున్నారు. పాల్తూరు పాఠశాలలో పని చేస్తున్న సమయంలో అక్కడి సమస్యలను ప్రస్తుత ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. విద్యార్థులకు నిరంతరం వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను తెలియజేస్తూ వారిలో చైతన్యం తీసుకుని వస్తుంటారు. కక్కలపల్లి ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గొర్తి వెంకటస్వామి విద్యార్థులను తీర్చిదిద్దడంలో తన వంతు కృషి చేస్తున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరచి, మొక్కలు నాటారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎంఎ, (ఆర్థిక శాస్త్రం), బీఎడ్ (సోషల్ స్టడీస్), ఎంఫిల్ పూర్తిచేశారు. సెకండరీగ్రేడ్ టీచర్ (ఎస్‌జిటి)గా 1996 డీఎస్సీలో ఎంపికై ప్రాథమిక విద్యారంగంలో విశేష సేవలందిస్తున్నారు. గొర్తి వెంకటస్వామి సుదీర్ఘ సేవలకు ఎన్టీఆర్ జాతీయ పురస్కారం దక్కింది. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జాతీయ అవార్డును గతంలో అందుకున్నారు. ఈ ఏడాది జనవరిలో ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయనకు పురస్కారం అందజేశారు. ప్రధానోపాధ్యాయుడిగా, శ్రీవెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ సలహాదారుగా, నల్లాని రాజేశ్వరి ఫౌండేషన్ ముఖ్య సలహాదారుగా ఆయన పనిచేస్తున్నారు. గతంలో యాడికి మండల ఉత్తమ టీచర్‌గా రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నుంచి అవార్డు పొందారు. సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని 2022 సెప్టెంబర్‌లో జెడ్పీ ఛైర్మన్ బోయ గిరిజమ్మ చేతులమీదుగా అందుకున్నారు. ఎన్టీఆర్ శతజయంతోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీవెంకట పద్మావతి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జాతీయ పురస్కారం లభించింది. తిరుపతి మాజీ ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మ, తుడా మాజీ ఛైర్మన్ ఎం.నరసింహ యాదవ్ తదితరులు 2023 మే 9న తిరుపతి యూత్‌హాస్టల్లో దీనిని అందించారు. విద్యారంగంతో పాటు సాహిత్య, సాంస్కృతిక, కళా, సామాజిక సేవారంగాల్లో వెంకటస్వామి తన వంతు పాత్ర పోషిస్తున్నారు. వత్తిలో మూడు దశాబ్దాలు పూర్తి చేసుకున్న శుభవేళ విద్యాసేవకు పునరంకితమవుతానని ప్రకటించారు.

50 సార్లు జాతీయ పతాకావిష్కరణ

ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజాసమాఖ్య అధ్యక్షులు, కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్తి వెంకటస్వామి అరుదైన ఘనతను సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో 1998 ఆగస్టు నుంచి 2025 ఆగష్టు 15 వరకు 50 సార్లు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. 1996 డీఎస్సీలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఎంపికైన ఆయనకు రెండేళ్లకే అరుదైన అవకాశం లభించింది. యాడికి మండలం రామరాజు పల్లి ప్రాథమిక పాఠశాలలో తొలిసారిగా జాతీయ పతాకావిష్కరణ చేశారు. అప్పటినుంచి 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల వరకు నిరంతరాయంగా గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర వేడుకల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసే ఘనత ఆయనకు దక్కింది. విద్యార్థుల్లో దేశభక్తి భావాలను పెంపొందించేందుకు తనవంతు కృషి కొనసాగిస్తున్నానని గొర్తి వెంకటస్వామి తెలిపారు.

అధికారుల సమక్షంలో యూరియా విక్రయాలు

బోర్డు పెట్టి యురియా విక్రయిస్తున్న దుకాణదారులు

ప్రజాశక్తి-అనంతపురం

కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో గురువారం జిల్లాకేంద్రంలో యూరియా విక్రయాలు సాగించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ దుకాణాల వద్ద అధికారులు దగ్గర ఉండి యూరియాను విక్రయించారు. ముఖ్యంగా రైతులు రద్దీ ఉండే ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా లక్ష్మి ట్రేడింగ్ కార్పొరేషన్, సాయినగర్ మూడవ క్రాస్‌లోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్, పాతూరు గణేష్ ఫర్టిలైజర్, తాడిపత్రి రోడ్డులోని శ్రీ లక్ష్మి రంగ ఫర్టిలైజర్‌కు 45 బ్యాగుల చొప్పున యూరియా కేటాయించి ఒకో రైతుకు ఒక బ్యాగు యూరియా అందించారు.

ఎరువుల దుకాణం తనిఖీ

ప్రజాశక్తి-గుత్తి

ఎరువులను పరిశీలిస్తున్న అధికారులు

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎరువుల దుకాణాలను గురువారం విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. శ్రీ బాలాజీ ఫర్టిలైజర్, సింధు ఫర్టిలైజర్, సాయి కష్ణ ఫర్టిలైజర్, ధనలక్ష్మి సీడ్స్ అండ్ పెస్టిసైడ్ దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలు, విక్రయాల గురించి ఆరా తీశారు. రూ.4,33,000 విలువజేసే ఎరువుల నిల్వలకు సంబంధించి రికార్డులు లేకపోవడంతో తాత్కాలికంగా వాటి అమ్మకాలను నిలిపివేసినట్లు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిఎస్పీ ఎం.నాగభూషణం తెలిపారు.యూరియా క్రయ,విక్రయాలపై నిఘా పెట్టామన్నారు. యూరియా కొరత లేదని రూ.266 కంటే అధికంగా విక్రయిస్తే చట్ట రిత్యా చర్యలు చేపడతామని దుకాణదారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ కె.శ్రీనివాసులు,వాసు ప్రకాష్, గుత్తి ఏడిఏ ఎం.వెంకటరాముడు, మండల వ్యవసాయ అధికారి ముస్తాక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు చేయించుకోండి

పుట్లూరు : మండలంలో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిణి కాత్యాయని సూచించారు. గురువారం పుట్లూరు రెవెన్యూ పొలంలో నిర్వహించను ఈక్రాప్ బుకింగ్‌ను ఒఎ పరిశీలించారు. అనంతరం ఏవో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన వివిధ పంటలను ఈక్రాప్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌ఎ రవితేజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'సూపర్‌హిట్'ను జయప్రదం చేద్దాం

కళ్యాణదుర్గం టౌన్ : ఈనెల 10న జిల్లాకేంద్రంలో నిర్వహించే 'సూపర్‌సిక్స్-సూపర్ హిట్' సిఎం చంద్రబాబు సభను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ప్రజావేదికలో యార్డు ఛైర్మన్ లక్ష్మీదేవి, సీనియర్ నాయకులు మల్లికార్జున, గోళ్ల వెంకటేశులు, రామ్మోహన్‌చౌదరి, తదితరులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్‌సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. ఏడాది పాలన అనంతరం సూపర్‌సిక్స్ పథకాల సక్సస్‌లో భాగంగా ఈనెల 10న అనంతపురంలో నిర్వహించే సభకు నియోజకవర్గం నుంచి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని 3వరోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టతను ప్రొఫెసర్ డాక్టర్ కె.సుధాకరబాబు, పాఠశాల డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, ప్రధానోపాధ్యాయురాలు లావణ్యారామ్ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. తర్వాత విద్యార్థులు గురువులకు తాంబూలం ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టారు.

అనంతపురం : నగరంలోని నవభారత్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ ముందస్తు వేడుకలను గురువారం నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందచేశారు. తర్వాత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్, ప్రధానోపాధ్యాయురాలు నిట్టూరు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం సిటీ : నగరంలోని 15వ వార్డు నగరపాలక ఉన్నత పాఠశాలలో గురువారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రజియాబేగం, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ముత్యాలప్ప, ఉపాధ్యాయులు శోభాకుమారి, యశ్వప్రసాద్, కాంతిరాజు, మంజుల బాయి, అరుణ, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, కరస్పాండెంట్ మారెన్నను పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంతి ఉపాధ్యాయుల సరిపురం నాగరాజు, కరస్పాండెంట్ మారెన్న పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాడిపత్రి పద్మవాణి హైస్కూల్‌లో రాధాకృష్ణన్ చిత్రటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాగ పీరయ్య

తాడిపత్రి : ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గురువారం పట్టణంలోని విజయనగర్ కాలనీలో ఉన్న పద్మవాణి హైస్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ ఇ.నాగ పిరయ్య అధ్యక్షతన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉపన్యాసాలు, గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపురులను ఆకర్షించాయి. అనంతరం గతేడాది సెలవులు పెట్టకుండా పని చేసిన వారికి సంబంధిత వేతనాన్ని కరస్పాండెంట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆలీమా, మహబూబ్‌బాషా, లక్ష్మిదేవి, హరినాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

యల్లనూరు : మండల కేంద్రంలోని కోట ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు ప్రధానోపాధ్యాయులు రంగస్వామి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులను విద్యార్థులు పూలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగస్వామి, గిరిధర్‌రెడ్డి రాధికా, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంతపురం సాయివిజ్ఞాన్ పాఠశాలలో ఉపాధ్యాయులకు బహుమతులు అందజేస్తున్న డైరెక్టర్లు



అనంతపురం నవభారత్ పాఠశాలలో బహుమతులు అందుకున్న ఉపాధ్యాయులు

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పుట్లూరు : ద్విచక్ర వాహనాన్ని టాటా ఏసీ ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం మండల పరిధిలోని గూడూరు గ్రామ సమీపంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని సి.వెంకన్నపల్లి గ్రామానికి చెందిన అంబటి సుధాకర్‌రెడ్డి (38) ద్విచక్ర వాహనంలో గ్రామం నుంచి స్టీల్ ప్లాంట్‌కు వెళ్తుండగా శనగలగూడూరు సమీపంలోకి రాగానే తాడిపత్రి వైపు నుంచి వచ్చిన కోళ్ల లోడుతో వచ్చిన టాటా ఏసీ వాహనం సుధాకర్‌రెడ్డిని ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే చికిత్స కోసం అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

రూ.1.70 లక్షలు చోరీ

రాయదుర్గం : పట్టణంలోని మెయిన్ బజార్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సమీపంలో ద్విచక్ర వాహనంలో ఉంచిన రూ.1.70 లక్షల నగదు చోరీకి గురైన ఘటన వెలుగులోకి వచ్చింది. గుమ్మఘట్ట మండలం జె.వెంకటం పల్లి గ్రామానికి చెందిన వడ్డే కుళ్లాయప్ప కణేకల్ రోడ్డు వద్ద ఉన్న స్టేట్‌బ్యాంకులో రూ.1.70లక్షలను డ్రా చేసుకుని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ సమీపంలో టీ తాగి డబ్బులు చెల్లిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి మోటర్ బైక్‌లో ఉంచిన నగదును చోరీ చేశాడు. విషయం తెలిసిన వెంటనే కుళ్లాయప్ప రాయదుర్గం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం, బంగారు దుకాణాల్లో చోరీ

డి.హీరేహాల్ : మండలం కేంద్రంలో ఉన్న ఓ మద్యం దుకాణం, పక్కనే ఉన్న బంగారు దుకాణంలో చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. మద్యం దుకాణంలో రూ.ఐదు లక్షలు, బంగారు దుకాణంలో రూ.10లక్షల విలువజేసే బంగారు, వెండి ఆభరణాలను దోచుకెళ్లినట్టు బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు బొమ్మనల్‌హాల్ ఎస్ నబిరసూల్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యాయామం, ఆహార మార్పులతో పిసిఒడి నియంత్రణ

ప్రజాశక్తి-అనంతపురం

క్రమం తప్పకుండా వ్యాయామం, ఆహారంలో మార్పులు చేసుకుంటే పిసిఒడిని తగ్గించొచ్చని శ్రీవర్ష ఆసుపత్రి ఎండి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సుప్రజాచౌదరి సూచించారు. స్థానిక ఎస్‌వి డిగ్రీ, పిజి కళాశాలలో కళాశాల వైస్ ఛైర్మన్ సి.చక్రధరరెడ్డి ఆదేశాల మేరకు గురువారం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో పిసిఒడి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రజాచౌదరి మాట్లాడుతూ సరైన వ్యాయామం చేయకపోవడం, జీవనశైలిలో మార్పులు, జంకు ఫుడ్ తినడంతోనే పిసిఒడి వస్తుందన్నారు. దీంతో అమ్మతనం పొందడం కష్టమవుతుందన్నారు. అండాశయం నుంచి అండం విడుదల కాకుండా ఉండి పోవడంతో నెలసరి రాదన్నారు. తద్వారా అండాశయంలో అండం ఉండటంతో దానిచుట్టూ నీరు చేరి బుడగలు ఏర్పడతాయన్నారు. ఇది అండాశయాలు వాపు, పెద్దవి కావడానికి కూడా దారితీస్తుందన్నారు. దీన్నే పిసిఒడిగా చెబుతాయన్నారు. ఇది జీవనశైలి మార్పులతోనే వస్తుందన్నారు. నెలసరి అస్తవ్యస్తంగా మారితే అవాంఛిత రోమాలు వస్తాయన్నారు. నెలసరి తక్కువగా వస్తే గర్భధారణ ఆలస్యం కావడంతోపాటు మధుమేహం, అధిక రక్తపోటు, ఊబకాయం, గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. యోగా, వెల్నెస్ కోచ్ గుర్రప్ప మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలన్నారు. నడక వేగం పెంచాలన్నారు. సైక్లింగ్, ఈత చేయాలని, తీపి పదార్థాలు తినాకూడదని, ప్రోటీన్లు ఎక్కువగా తీసుకోవాలని, రోజూ రెండు గుడ్ల తెల్లసొన, రెండు పూటలా పప్పు తినాలన్నారు. అంతేకాకుండా మానసిక ఒత్తిడి తగ్గించుకుంటే పీసీఓడీని తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎవి ప్రసాద్, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ ఎం.నాజ్మాబేగం, నాగలక్ష్మి, లక్ష్మీరంగమ్మ, పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ వర్షఆసుపత్రి ఎండి,ఎస్‌వి డిగ్రీ, పీజీ కళాశాల వైస్ ఛైర్మన్, సిబ్బంది

మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్‌గా సాయి గ్రేస్

అనంతపురం : అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్‌గా 2012వ బ్యాచ్ గ్రూప్.1 ఆఫీసర్ సాయిగ్రేస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్ సోనియాను మర్యాద పూర్వకంగా కలిశారు. సాయి గ్రేస్‌కు ప్రిన్సిపాల్ షారోన్ సోనియా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చౌడేశ్వరీదేవి, సూపరింటెండెంట్లు అతావుల్లా, షర్మిల, మౌలాసాబ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీ నాయుడు స్వాగతం పలికారు.

సాయిగ్రేస్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపల్

బాల్య వివాహాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-పామిడి

బాల్య వివాహాల చేయకుండా, జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మి సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలతోపాటు మండలంలోని ఖాదర్‌పేట ప్రభుత్వ పాఠశాలలో గురువారం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు సాంఘిక దురాచారమన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. అంతేగాకుండా బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు. మహిళా పోలీస్ శిల్పశ్రీ బాలల చట్టాలు, శిక్షలు, బాల్య వివాహాలు నిరోధక చట్టం 2006, ఉచిత నిర్బంధ విద్య, చట్టంను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు, డ్రిల్ మాస్టర్ రామకృష్ణ, అంగన్వాడీ కార్యకర్తలు జయంతి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మి

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-గుత్తి

మండలంలోని యంగన్నపల్లి గ్రామంలో బుధవారం రాత్రి మరణించిన వడ్డే పరమేష్ కుటుంబానికి సూర్యవంశ వడియరాజుల సంఘం ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందించారు. వడ్డే పరమేష్ కొన్నాళ్లుగా అనారోగ్యానికి గురై పలు ఆసుపత్రులలో చికిత్స పొందినా నయం కాలేదు. ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వడ్డెర సంఘం, సూర్యవంశ ఒడియా రాజుల సంఘం నాయకులు గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించి అంత్యక్రియ ఖర్చులకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు చిరంజీవి, డి.లక్ష్మి దేవమ్మ, బి.మారుతీప్రసాద్, చంద్ర, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా మలేరియా నివారణ అధికారి డి.ఓబులు

ప్రజాశక్తి-అనంతపురం

జిల్లాలోని వైద్యసిబ్బందితో సమన్వయం చేసుకుని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా నివారణ అధికారి డి ఓబులు సూచించారు. గురువారం అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మలేరియా విభాగంలో అనంతపురం, పుట్టపర్తి జిల్లాలలోని మలేరియా సబ్ యూనిట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైద్య ఆరోగ్య, గ్రామ సచివాలయం, గ్రామ పంచాయతీ సిబ్బంది, మున్సిపాలిటీ అధికారుల సమన్వయంతో మలేరియా సబ్ యూనిట్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలకు అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. ఉమ్మడి జిల్లా అంతటా వైద్య, ఆరోగ్య శాఖసిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. దోమకాటు వలన సంభవించే డెంగీ, మలేరియా, చికున్ గున్యా, తదితరవ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిహెచ్ఒలు గిరిధర్‌రెడ్డి, బత్తుల కోదండరామిరెడ్డి, నాగేంద్రప్రసాద్, మునాఫ్, తిరుపాలయ్య, మద్దయ్య, ప్రభాకర్, శమీవుల్లా, రామకృష్ణ, శ్రీనివాసరావు, జయరామ్‌నాయక్, దేవలాల్ నాయక్, శివయ్య, గోపీనాయక్, రామాంజనేయులు, లక్ష్మీనాయక్, హెల్త్ సూపర్‌వైజర్లు లోకేశ్వర్‌రెడ్డి, మధు, శ్రీధర్, నూర్‌బాషా, మహబూబ్‌బాషా, రమేష్, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మలేరియా నివారణ అధికారి ఓబులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కళ్యాణదుర్గం టౌన్ : స్థానిక వివేకానంద ప్రయివేట్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను గురువారం సన్మానించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా ప్రయివేట్ పాఠశాలలో కూడా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సహిస్తున్నట్లు ఆకాడమీ డైరెక్టర్ నరసింహాచారీ, ప్రధాన ఉపాధ్యాయుడు విశ్వనాథ్ తెలిపారు. అనంతరం అవార్డు పొందిన ఉపాధ్యాయులు డి.నందిని, భువలక్ష్మి, సిగంగాధర్‌ను సన్మానించారు.

ఎపిటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

డి.హిరేహాళ్ : మండలం కేంద్రంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో గురువారం నిర్వహించిన ఎపిటిఎఫ్ కార్యవర్గ సమావేశంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కెఎన్ పద్మశ్రీ, ప్రధాన కార్యదర్శిగా బి.జాఫర్, గౌరవాధ్యక్షులుగా ఆర్.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా వి.దేవరాజ్‌నాయక్, డి.ప్రభాకర్, సి.చెన్నవీరస్వామి, కోశాధికారిగా పి.రవీంద్రనాథ్, కార్యదర్శులుగా జి.తిప్పేస్వామి, ఎస్.పార్వతి, జి.బసన్న, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎన్.స్వామినాథరెడ్డి, వైకృష్ణ, జిల్లా కౌన్సిలర్లుగా ఆర్.శ్రీనివాసులు బిఆర్ సురేష్, పి.మాధవీలత, ఎస్.పార్వతి, హలకుందప్ప, కె.మనోహర, కె.గంగాధర్, జి.బసన్నను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా గౌని మోహన్‌రెడ్డి వ్యవహరించారు.

బోరు తవ్విస్తున్న ఎంపిడిఒ మమతాదేవి

బండ్లపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారం

నార్పల : మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామంలో నూతన బోరు వేసి తాగునీటి సమస్యను పరిష్కరించారు. కొద్ది రోజులుగా తీవ్రమైన నీటి సమస్య ఉందని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకురావడంతో స్పందించిన అధికారులు గురువారం గ్రామంలో నూతన బోరు వేశారు. దీంతో పుష్కలంగా నీరు పడింది. తాగునీటి సమస్య పరిష్కారంతో స్థానికులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మమతాదేవి ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీర్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయండి

రాయదుర్గం : మిలాద్ ఉన్ నబి సందర్భంగా శుక్రవారం పట్టణంలో నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని నిర్వాహకులు గౌస్ ఏ ఆజం మసీదు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బళ్లారి రోడ్డులోని మస్జిద్ గౌసే ఆజం నుంచి ప్రారంభమయ్యే ర్యాలీ ఆత్మకూరు వీధి, ఊరివాకిలి, వినాయక సర్కిల్, లక్ష్మీ బజార్, కేబీ ప్యాలెస్ రోడ్, ఓబులాచారి రోడ్ మీదుగా తిరిగి మస్జిద్ గౌసే ఆజం వద్దకు చేరుతుందన్నారు. అనంతరం అన్నదానం, సాయంత్రం ఆ సరే ముబారక్ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అబ్దుల్ వహాబ్, అబుబక్కర్, ఇస్మాయిల్, ఫక్రుద్దీన్, అజీజ్, అస్లాం, హమీద్, శర్మాస్, హబీబ్, మహమ్మద్ షఫీ, ఫైజుల్లా, మహమ్మద్, వహాబ్ , అల్లాబకాష్, నిజాముద్దీన్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గంధం వేడుకలు

అనంతపురం : మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గౌస్‌మొహిద్దీన్ ఆధ్వర్యంలో పామిడిలోని మసీదుకు గురువారం గంధం సమర్పించారు. ఇందులో భాగంగా మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గంధం తీసుకెళ్లే కార్యక్రమంలో భాగంగా విందు ఏర్పాటు చేశారు. విందులో ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర యాదవ్, మంతెన సత్యనారాయణ రాజు, ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ధర్మవరం టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

పామిడి : మండలంలోని గజరాంపల్లి గ్రామంలో ఉన్న వ్యాలీ గ్రీన్ గార్మెంట్‌లో వినాయక నిమజ్జనాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా డప్పుల కోలాహలం మధ్య వినాయక ప్రతిమను నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ అధినేత్రి పెరుమాళ్ల మమతారెడ్డి, పెరుమాళ్ల జీవానందరెడ్డి పాల్గొన్నారు.

చట్టాలు, హక్కులపై అవగాహన

పుట్లూరు : 'సంకల్ప్' కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లావణ్య కిశోర బాలికలకు బాల్య వివాహ నిరోధక చట్టం, ఫోక్స్ చట్టం, జువైనల్ యాక్ట్, బాలకార్మిక చట్టం, తదితర వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో 8, 9, 10 వ తరగతి బాలికలతోపాటు ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ బాలికలు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఓబులేరెడ్డి, అంగన్వాడీ కార్యకర్త పద్మ, సుశీల, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న లావణ్య

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

ఉపాధ్యాయ దినోత్సవం
అనంతపురం-శ్రీ సత్యసాయి

8 పేజీలు | ప్రత్యేక అనుబంధం | శుక్రవారం 05-09-2025

అసాధారణ ప్రజ్ఞాశాలి..
డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్..!

వార్త 3లో

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉత్తమమైన వ్యక్తిని రూపొందించడమే విద్య పరమార్థం,
అదిగొప్ప ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది.
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు, బోధన, బోధనేతర సిబ్బందికి
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...

గౌరి శంకర్
ప్రధానోపాధ్యాయులు,
జెడ్.పి ఉన్నత పాఠశాల,
సిద్దాపురం, డి.హీరేహాల్ మం॥

అబ్దుల్ మునాఫ్,
ప్రధానోపాధ్యాయులు,
జెడ్.పి ఉన్నత పాఠశాల,
డి.హీరేహాల్ మం॥

కాంతరాజ్, SA
జెడ్.పి ఉన్నత పాఠశాల,
డి.హీరేహాల్ మం॥

హనుమంతప్ప, SA
జెడ్.పి ఉన్నత పాఠశాల,
డి.హీరేహాల్ మం॥

హనుమంత రాయుడు,
జెడ్.పి ఉన్నత పాఠశాల,
సిద్దాపురం, డి.హీరేహాల్ మం॥

బాలమేధావి
ఇంగ్లీషు మీడియం హై స్కూల్,
కళ్యం, డి.హీరేహాల్ మం॥

నాగప్ప (కరస్పాండెంట్)
సాయి వికాస్ (ఇంగ్లీషు మీడియం స్కూల్)
డి.హీరేహాల్ మం॥

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...

విద్యను నేర్పి విజ్ఞానం. వివేకం నింపి
నాగరికత నేర్పించి. మన జీవితానికి అర్థం తెలిపి
మనకు విలువను పెంచి మన జీవితంలో మానవత్వము
వెలుగులు నింపేవారే "గురువు"
మా తోటి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయిలకు
టీచర్స్ డే శుభాకాంక్షలు...

హేమలత
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
మడకశిర

ఇ.నరసింహ మూర్తి
UTF మడకశిర మండల
గౌరవ అధ్యక్షులు
వి.ఎన్.మహలింగప్ప
UTF మడకశిర అధ్యక్షులు
యుపి స్కూల్ మడకశిర.

ఉపాధ్యాయులు
బుల్లసముద్రం మోడల్ ప్రైమరీ
స్కూల్, మడకశిర మం॥

టి.మూడ్లగిరియప్ప
UTF అధ్యక్షులు మరియు
రేకులకుంట మండల పరిషత్
ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల
బృందం, మడకశిర మం॥

జి.సరోజమ్మ
ఉపాధ్యాయురాలు
మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల,
గణేహళ్ళి, అమరాపురం మం॥

లీలరాణి
ప్రాధానోపాధ్యాయురాలు &
ఉపాధ్యాయుల బృందం జిల్లా
పరిషత్ ఉన్నత పాఠశాల,
హేమవతి, అమరాపురం మం॥

ఇ.హనుమంతరాయప్ప
ఉపాధ్యాయుడు,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
హేమవతి, అమరాపురం మం॥

యస్.అన్వర్
ఉపాధ్యాయుడు,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
గొల్లమారన్నహళ్ళి

కేశవప్ప
ఉపాధ్యాయుడు,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
బి.సి.కాలని, హేమవతి

ఎమ్.రామమోహన్ HM
మరియు ఉపాధ్యాయుల బృందం,
కె.శివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
అమరాపురం మం॥

కె.ఒబులయ్య
ఉపాధ్యాయుడు
మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల,
ఎస్.రంగాపురం.

టి.మహేష్ HM
మరియు ఉపాధ్యాయుల బృందం,
కె.శివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
కె.శివారం, అమరాపురం మం॥

సి.తిప్పేస్వామి
ఉపాధ్యాయుడు,
కె.శివారం అమరాపురం మం॥

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో, మహేశ్వరహ:
గురుసాక్షత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువేనమ:
ఉత్తమమైన వ్యక్తిత్వాన్ని రూపొందించడమే
విద్య పరమార్థం, అదిగొప్ప
ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది.

UTF

గుండుమల భూతన్న
గౌరవ అధ్యక్షులు, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
సత్యసాయి జిల్లా.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు..

విద్యను
నేర్పి విజ్ఞానం.. వివేకం
నింపి నాగరికత నేర్పించి,
మన జీవితానికి అర్థం తెలిపి..
మనకు విలువను పెంచి
మన జీవితంలో మనవత్వపు
వెలుగులు నింపేవారే
గురువులు...

మండల విద్యార్థినీ విద్యార్థులకు,
ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

మారుతి ప్రసాద్
ఉపాధ్యాయుడు,
మాళెరొప్పం పాఠశాల,
మడకశిర మం॥

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...

నేటి బాలలే రేపటి భావి పౌరులుగా భావించి,
ఉత్తమ విద్యను అందించడంతో పాటు సమాజంలో
ఏ విధంగా నడుచుకోవాలో... దేశానికి ఏ విధంగా ఉపయోగపడాలో నేర్పించి, యువతను
సన్మార్గంలో నడిపిస్తున్న ఉపాధ్యాయ బృందానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

చిరంజీవి HM
సి.శివాంజినేయులు SGT
బి.సునీల్ కుమార్ SGT
గంగాధర్ SGT
ఉపాధ్యాయులు, మండల పరిషత్
ప్రాథమిక పాఠశాల,
సింగేపల్లి, గుడిబండ మం॥

గోవిందప్ప HM
జిల్లా పరిషత్ ఉన్నత
పాఠశాల ఉపాధ్యాయబృందం,
గుడిబండ

బానుచంద్ర HM
మండల పరిషత్
ప్రాథమిక పాఠశాల,
ఎస్.ఎస్.గుండ్లు, గుడిబండ మం॥

ఎన్.జయరాములు HM
మండల పరిషత్ ప్రాథమిక
పాఠశాల, ఉపాధ్యాయులు
గుడిబండ, గుడిబండ మం॥

ఈరమ్మ HM
మండల పరిషత్
ప్రాథమిక పాఠశాల బృందం
కె.ఎన్.పల్లి, గుడిబండ మం॥

సుజాత HM
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
ఉపాధ్యాయ బృందం,
ఎస్.ఎస్.గుండ్లు, గుడిబండ మం॥

అమ్మాజమ్మ
మండల పరిషత్
ప్రాథమిక పాఠశాల బృందం,
మోరుబాగల్, గుడిబండ మం॥

శ్రీనివాసులు HM
మండల పరిషత్ ప్రాథమిక
పాఠశాల ఉపాధ్యాయ బృందం,
శంకరగల్లు, గుడిబండ మం॥

సాయిరాం HM
మండల పరిషత్ ప్రాథమిక
పాఠశాల ఉపాధ్యాయ బృందం,
కేకాతి, గుడిబండ మం॥

మంజునాథ్ HM
మండల పరిషత్ ప్రాథమిక
పాఠశాల (మోడల్ స్కూల్)
ఉపాధ్యాయ బృందం,
ముత్తుకూరం, గుడిబండ మం॥

రంగనాథ్ HM
మండల పరిషత్ ప్రాథమిక
పాఠశాల (మోడల్ స్కూల్)
ఉపాధ్యాయ బృందం,
మందలపల్లి, గుడిబండ మం॥

నాగార్జున HM
మండల పరిషత్ ప్రాథమిక
పాఠశాల ఉపాధ్యాయ బృందం,
తాలికెర, గుడిబండ మం॥

ఎస్.జిలాన్ బాషా HM
B.Sc, Bed
మండల పరిషత్ ప్రాథమిక
పాఠశాల ఉపాధ్యాయ బృందం,
ఆచారిపాళ్యం, గుడిబండ మం॥

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

♦ విద్యార్థులందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలు అందించాం

♦ ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తాం

♦ అనంతపురం జిల్లా విద్యాధికారి మండల ప్రసాద్ బాబు

డిఇఒ ప్రసాద్‌బాబు

ప్రజాశక్తి - అనంతపురం సిటీ

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా నాణ్యమైన, మెరుగైన విద్యను విద్యార్థులకు అందించేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని అనంతపురం జిల్లా విద్యాధికారి మండల ప్రసాద్ బాబు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, విద్యా విధానంపై ఆయన పలు విషయాలను ప్రజాశక్తితో పంచుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతం కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో కలెక్టర్ నేతృత్వంలో పకడ్బందీగా పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, పుస్తకాలు, యూనిఫాం, టై, షూష్ వంటి సౌకర్యాలతో పాటుగా ఈ ఏడాది సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర కిట్‌ను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేశాం. మధ్యాహ్న భోజనం పథకం నాణ్యతగా అందించేలా ఏజెన్సీ నిర్వాహకులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. విద్యార్థులు పాఠశాలల్లో మరింత సౌకర్యవంతమైన విద్యాబోధన అందించేందుకు అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు తదితర సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభం రోజున పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాం అందజేయాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా అన్ని రకాల చర్యలు తీసుకని విద్యార్థులకు వాటిని అందజేశాం. పాఠశాలల్లో ఈ ఏడాది ప్రవేశాల పరిస్థితి, నూతన విద్యావిధానంలో భాగంగా తొమ్మిది రకాల పాఠశాలల నిర్వహణ, జిల్లాలో విద్యా హక్కు చట్టం అమలు, తదితర వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు.

ప్ర: ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది ప్రవేశాలు ఎలా జరిగాయి. ప్రవేశాల పెంపునకు మీరు తీసుకున్న చర్యలు ఫలించాయా..?

డిఇఒ : ప్రభుత్వ పాఠశాలల్లో ఈ సంవత్సరం ప్రవేశాలు పెరిగేందుకు వేసవి కాలం సెలవుల్లోనే ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రుల్లో నమ్మకంగా పెంచేలా వారి వద్దకెళ్లి ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను తెలియజేశారు. బోధనలో నాణ్యత ప్రధాన అజెండాగా ఏడీలు, ఎంఇఒలు, ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేసి పక్కా ప్రణాకలు రూపొందించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, బ్యాగులు, ఇతర కిట్లను అందజేయడం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు మరింత దోహదం చేసింది. పిల్లలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు చూసి వారి పిల్లలను పాఠశాలల్లో చేర్పించారు.

ప్ర: ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన తొమ్మిది రకాల పాఠశాలల విధానం అమల్లో జిల్లాలో ఎలా ఉంది. ?

డిఇఒ : ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులు మేరకు తొమ్మిది రకాల విద్యా విధానం అమలుపై పాఠశాలల ప్రారంభం ముందు నుంచే జిల్లా విద్యాశాఖ అధికారులు కసరత్తు చేశారు. జిల్లాలో కొత్తగా ఫౌండేషన్ స్కూళ్లు వచ్చాయి. పాఠశాలలను బేసిక్ పాఠశాలలుగా రూపాంతరం చెందటంతో పాటుగా పలు మోడల్ ప్రైమరీ స్కూళ్లుగా మారడం ప్రభుత్వ పాఠశాల విద్యాను మరింత బలోపేతం చేసింది.

ప్ర: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా భావిస్తున్న మెగా డీఎస్సీ నిర్వహణ జిల్లాలో ఎలా జరిగింది.?

డిఇఒ : జిల్లాలో మెగా డీఎస్సీ నిర్వహణ, ఫలితాల వెల్లడి తదితర అన్ని అంశాలు సజావుగా సాగాయి. పరీక్షల నిర్వహణకు అందరి అధికారుల సమన్వయంతో తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయిం. ఇప్పటికే డీఎస్సీ ఫలితాలు వచ్చాయి. అభ్యర్థులు సర్టిఫికెట్ల పరిశీలనను పూర్తి చేశాం. ప్రభుత్వం నిర్ణయం తర్వాత ఉపాధ్యాయులు విధుల్లోకి చేరితో ప్రభుత్వ పాఠశాలలు మరింత నాణ్యమైన విద్యాబోధన అందే అవకాశం ఉంది.

ప్ర: విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రయివేటు పాఠశాల్లో పేద పిల్లలకు 25 శాతం సీట్ల కేటాయించాలన్న ప్రభుత్వ ఆదేశాలు ఎంత వరకు జిల్లాలో అమలయ్యాయి.?

డిఇఒ : విద్యా హక్కు చట్టం ప్రకారం పేద పిల్లలకు కేటాయించాల్సిన 25 శాతం కోటా అమలుకు అన్ని చర్యలూ తీసుకున్నాం. ఇందుకు సంబంధించి ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలకు నిబంధనలను తెలియజేశాం. విద్యార్థులు కోరుకున్న చోట జిల్లాలో ప్రయివేట్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించే ఏర్పాటు చేశాం.

ప్ర: బడిబయట పిల్లలను బడిలో చేర్పించేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.?

డిఇఒ : జిల్లాలో పిల్లల ఎడ్యుకేషన్ సమాచార నివేదిక ఆధారంగా ప్రభుత్వ పాఠశాలల నుంచి వెళ్లిపోయిన విద్యార్థులను గుర్తించాం. ఆయా ప్రాంతాల్లో ఉపాధ్యాయులు, విద్యాధికారులు పర్యటించి తల్లిదండ్రులతో మాట్లాడారు. బడిబయట ఉన్న పిల్లల్ని గుర్తించి వారి పాఠశాలల్లో చేర్పించేలా తీసుకున్న నిర్ణయం మంచి ఫలితాలను ఇచ్చింది.

ప్ర: జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఎలా సాగింది.?

డిఇఒ : ఉపాధ్యాయుల ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా బదిలీల ప్రక్రియను నిర్వహించాం. బదిలీలకు సంబంధించి తలెత్తిన సమస్యలను ఎప్పటికప్పుడు కమిషనరేట్‌కు తెలియజేసి ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాం.

ప్ర: జిల్లాలో నాణ్యమైన విద్యను అందించడానికి, ఉత్తమ ఫలితాల సాధనకు ఎటువంటి ప్రణాళికలు అమలు చేయనున్నారు.?

డిఇఒ : 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి మెరుగైన ఫలితాలను సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నాం. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకనుగుణంగా ఉపాధ్యాయులను సిద్ధం చేశాం. ఆ మేరకు ఇప్పటికే విద్యాబోధన జరుగుతోంది. పదో తరగతి ఫలితాల్లో ఈ సంవత్సరం జిల్లాను మొదటి ఐదు స్థానాల్లో నిలబెట్టే లక్ష్యంతో ముందుకు వెలుతున్నాం.

అక్షర బడిలో.. టీచరమ్మలు

ఉపాధ్యాయినులుగా మహిళల రాణింపు - ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో వారే అధికం

ప్రజాశక్తి-అనంతపురం

'ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు'.. అంటారు పెద్దలు. అవును ఇది నిజం ఇల్లాలి చదువు ఆ కుటుంబానికే కాదు.. సమాజానికి వెలుగునిస్తుంది. మహిళలకు ఉండే ప్రాధాన్యత అది. అలాంటి మహిళ ఉపాధ్యాయురాలిగా ఉంటే ఇంకెంత మందిని తీర్చుదిద్దుతుం దో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. జిల్లాకు కలె క్టర్ అయినా, ఢిల్లీకి రాజైనా ఓనమాలు దిద్దేది అమ్మఒడిలోనే. మహిళలకు ఓ ర్పు, సహనం ఎక్కువ. అందుకే వీరు ఎంచుకున్న రంగంలో రాణిస్తుంటారు. ప్రస్తుత తరుణంలో అత్యధిక మంది మహిళలు ఉపాధ్యా యునులుగా రాణిస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివే టు పాఠశాలల్లో టీరమ్మలుగా వీరు పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతున్నారు. ఇటీవలి కాలం లో జిల్లాలో మహిళా ఉపాధ్యాయునుల ప్రాధా న్యత పెరిగింది. ముఖ్యంగా ప్రయివేటు పాఠశాలల్లో వీరి సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రయివేటు పాఠశాలల్లో నర్సరీ నుంచి 10వ తరగతి వరకు పాఠాలు చెప్పే వారిలో 70 శాతం మంది పంతులమ్మలే ఉంటున్నారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో 50 శాతం మంది ఉపాధ్యా యునులు ఉన్నారు. అక్షరబడిలో టీచరమ్మల పాత్రపై ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భం గా ప్రజాశక్తి అందిస్తున్న ప్రత్యేక కథనం...

కరువు జిల్లా అనంతపురంలో విద్యాభివృద్ధి బాగా ఉంది. రోజు కూలి పనులు చేసుకునే వారు సైతం వారి పిల్లలను చదివిస్తు ంటారు. గడిచిన దశాబ్ద కాలంలో జిల్లాలో విద్యా ర్థుల సంఖ్య పెరగడమే ఇందుకు నిదర్శనం. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు ఎనిమిది వేల వరకు ఉన్నాయి. వీటి పరిధిలో మూడు లక్షల మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. బడిలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యా యుల కృషి మరువలేనిది. అందులోనూ మహి ళా ఉపాధ్యాయునులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. నర్సరీలో చేరే చిన్నారులకు ఒక కొత్త వాతావరణం ఉంటుంది. అప్పటి వరకు వారికి తల్లిదండ్రులే ప్రపంచం. వారిని మురిపించేలా మచ్చిక చేసుకుని పాఠాలు చెప్పాలంటే మహిళలే అవసరం. అందుకే నర్సరీ నుంచి యూకేజీ వరకూ అత్యధిశాతం ఉపాధ్యా యునులే ఉంటారు. వారు చిన్నారులతో కలిసి పోయి ఆటలాడిస్తూ, పద్యాలు చెబుతూ పాఠా ల్లోకి తీసుకెళ్తారు. ముఖ్యంగా ప్రయివేటు పాఠశాలల్లో దాదాపు 70 శాతం మంది ఉపాధ్యాయు నులే పని చేస్తున్నారంటే వారు ఆ రంగంలో ఎంతలా రాణిస్తున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

ఉపాధ్యాయినుల కృషి

చిన్నారులకు విద్యాభ్యాసం అందించడంలో ఉపాధ్యాయినుల కృషి ప్రత్యేకంగా ఉంటోంది. పాఠశాలల్లో ఉపాధ్యాయినులు ఉన్నారన్న భరోసాతో మూడేళ్ల నిండిన పిల్లలను పాఠశాలలకు పంపడానికి తల్లిదండ్రులు ఏమాత్రం వెనుకాడడం లేదు. తల్లి ఆలన.. తండ్రి పాలన పాఠవాలల్లో ఉపాధ్యాయినుల నుంచి వస్తుందన్న ఆలోచన నేటి తల్లిదండ్రుల్లో కన్పిస్తోంది. చదువుతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులను తీర్చిదిద్దుతున్నారు. సమాజంపై ప్రేమ, దేశభక్తిని చిన్నారుల్లో చిన్నతనం నుంచే పెంచుతున్నారు. తల్లి, తండ్రి, గురువు, దేశం అన్న అభిమానం చిన్నారుల్లో కలిగించడంలో ఉపాధ్యాయినుల కృషి మరువలేనిది.

ఉపాధ్యాయుడు.. క్రీడల్లోనూ ప్రావీణ్యుడు..!

విద్యార్థులకు నమూనాల ద్వారా విద్యాబోధన చేస్తున్న మహేష్

ప్రజాశక్తి-బుక్కపట్నం

ఆయన వత్తిరీత్యా ఉపాధ్యాయుడు. విద్యాబోధనలో తన ప్రత్యేకతను చాటుకుంటూనే క్రీడల్లోనూ సత్తా చాటుతున్నాడు. క్రీడల్లో ప్రావీణ్యం కనపరుస్తూ పలు అవార్డులు, రివార్డులు సొంతం చేసుకున్నాడు. బుక్కపట్నం మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు పన్నారసు మహేష్ తన 19వ ఏటనే ఉపాధ్యాయ వత్తిని చేపట్టారు. మారుమూల మండలమైన అమరాపురం మండల పరిధిలో ఉపాధ్యాయ వత్తిని చేపట్టి తనకున్న అనుభవంతో అక్కడి పిల్లలను జిల్లా స్థాయి పోటీలకు శిక్షణఇచ్చాడు. విద్యార్థులు ఈయన సారథ్యంలో పలు పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. తను పనిచేస్తున్న ప్రతిచోటా చదువులతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తూన్నాడు. ముఖ్యంగా కబడ్డీలో తనకున్న అపార అనుభవాన్ని చాటుతూ విద్యార్థులను కబడ్డీ క్రీడాకారులుగా తయారు చేస్తున్నారు.

బుక్కపట్నం మండల పరిధిలోని యాదాలంకపల్లి ఎంపీపీఎస్ స్కూల్‌లో పనిచేస్తూ 8 సంవత్సరాల్లో విద్యార్థుల విద్యాభివృద్ధికి హితోధికంగా పని చేశారు. పాఠశాలకు పిల్లలు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారు స్కూలుకు వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. విద్యా బోధన చేస్తూ పోటీ పరీక్షలకు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. కాకినాడలో జరిగిన క్రియా ఉత్సవాల్లో పిల్లలకు మొదటి బహుమతి రావడంలో తన ప్రత్యేకత చాటుకున్నాడు. తన వినూత్న విద్యా బోధన ద్వారా గుంటూరులో జరిగిన బాలోత్సవంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు పాల్గొనేలా చేసి ఎన్నో బహుమతులు రావడంలో కీలకపాత్ర పోషించారు. కెఆర్పీగా డీఆర్పీగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వం తరపున ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్‌లో పాల్గొని బహుమతులు సంపాదించాడు. కబడ్డీ నేషనల్ ప్లేయర్ కావడంతో బుక్కపట్నం ప్రాంతంలో ఉచిత సమ్మర్ క్యాంపు ద్వారా ఎందరో విద్యార్థులను కబడ్డీ క్రీడాకారులుగా తయారు చేశారు. ప్రస్తుతం మధిరబైలు గ్రామంలో పనిచేస్తూ పిల్లలకు విన్యూత బోధనలో విద్యను అందిస్తూ లర్నింగ్ మెటీరియల్లో విద్యా బోధన చేస్తూ ఉపాధ్యాయ వత్తిపై తనకున్న మక్కువను చాటుకుంటున్నాడు.

అసాధారణ ప్రజ్ఞాశాలి.. డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్

గురువు ప్రతి ఒక్కరి జీవితంలో అజ్ఞానమనే అంధకారాన్ని పారదోలి విజ్ఞానమనే వెలుగులు పూయిస్తాడు. శిష్యుడిలో నైపుణ్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి విజయానికి సరైన మార్గాన్ని చూపిస్తాడు. అలాంటి గురువుని జీవితాంతం గుర్తు పెట్టుకోవడం, వారికి కృతజ్ఞతలు చెప్పడం మన కర్తవ్యం. ఇందుకోసం ప్రతి ఏడాది సెప్టెంబర్ 5 'ఉపాధ్యాయ దినోత్సవం' అందరికీ ఆ అవకాశం ఇస్తుంది. సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తారు. భారతదేశంలో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించేందుకు ఓ ప్రత్యేక కారణం ఉంది.

ఆయనను స్మరించుకుంటూ ఉపాధ్యాయ దినోత్సవం
సెప్టంబర్ 5న దేశంలో గురువుల ప్రత్యేక రోజు

ప్రజాశక్తి-అనంతపురం

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా సెప్టెంబర్ 5న జరుపుకుంటారు. ఆయన గొప్ప పండితులు, భారతరత్న గ్రహీత, దేశ మొదటి ఉప రాష్ట్రపతి, స్వతంత్ర భారతదేశానికి రెండవ రాష్ట్రపతి. సెప్టెంబర్ 5, 1888లో ఆయన జన్మించారు. ఆయన గొప్ప విద్యావేత్త, న్యాయవాది అన్నింటికంటే గొప్ప ఉపాధ్యాయుడు. మొదటి ఉపాధ్యాయ దినోత్సవాన్ని సెప్టెంబర్ 5, 1962న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం రోజు జరుపుకున్నారు. అప్పటి నుంచి ఏటా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇలా జరుపుకోవడం వెనుకా ఓ కారణం ఉంది.

డాక్టర్ రాధాకృష్ణన్ 1962లో భారత రాష్ట్రపతి అయ్యారు. సెప్టెంబర్ 5న ఆయన పుట్టినరోజు వేడుకలు జరుపుకొనేందుకు అనుమతి ఇవ్వమని ఆయన సన్నిహితులు, విద్యార్థులు సంప్రదించారట. అప్పుడు ఆయన నా పుట్టిన రోజుని జరపడం కంటే సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపితే అది నాకు గర్వకారణం అన్నారట.' ఆయన అభ్యర్థనతో భారతదేశం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటోంది.

ఆయనో అసాధారణ ప్రజ్ఞాశాలి. రాజనీతి కోవిదుడు, విద్యావేత్త. భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా (1962 నుంచి 67 వరకూ) పదవులకే వన్నెతెచ్చిన 'భారతరత్నం'.... ఆయనే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ప్రజాస్వామ్య విలువలను నెలకొల్పడంలో, విద్యకు సమున్నత స్థానం కల్పించడంలో ఆయన చూపిన బహుముఖ ప్రజ్ఞ ఆయనకు చరిత్రలో శాశ్వత స్థానం కల్పించింది.

చదువంతా స్కాలర్‌షిప్ డబ్బుతోనే..

సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5వ తేదీ తిరుపతి సమీపంలోని తిరుత్తణి గ్రామంలో తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతుల కుమారుడైన రాధాకృష్ణన్ తొలినాళ్లు తిరుత్తణి, తిరుపతిలోనే గడిచాయి. తండ్రి స్థానిక జమిందార్ వద్ద సబార్డినేట్ రెవెన్యూ అధికారిగా ఉండటంతో రాధాకృష్ణన్ ప్రాథమిక విద్య తిరుత్తణిలోని కెవి హైస్కూల్‌లో జరిగింది. 1896లో తిరుపతిలోని హెర్మన్స్‌బర్గ్ ఎవాంజిలికల్ లూథరన్ మిషన్ స్కూల్‌లో, వాలాజీపేటలోని ప్రభుత్వ హైయర్ సెకండరీ స్కూల్‌లోనూ జరిగింది. ఆయన చదువంతా స్కాలర్‌షిప్‌లతో జరిగిందంటే ఆయనలోని ప్రతిభ ఏమిటో అవగతం చేసుకోవచ్చు. పదహారేళ్ల ప్రాయంలో పెద్దలు కుదిర్చిన తన దూరపు బంధువైన శివకామును పెళ్లాడారు. వీరికి గోపాల్ అనే కుమారుడుతో పాటు ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. కేవలం రూ. 17 జీతంతో అతి కష్టంగా కుటుంబాన్ని నెట్టుకొచ్చేవారు రాధాకష్ణన్.

అరిటాకులు కొనలేక.. నేల మీదే వడ్డించుకున్నారు..

మహా తత్వవేత్త, విద్యావేత్త అయిన రాధాకృష్ణన్ కడు పేదరికం అనుభవించారు. ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించిన తొలిరోజుల్లో అన్నం తినడానికి ఒక పళ్లెం కూడా కొనుక్కొనే స్తోమత లేక అరిటాకులపై భోజనం చేసేవారు. ఒక్కోసారి అరిటాకులు కొనుక్కోవడానికి కూడా డబ్బులేకపోతే, నేలపై నీటితో శుభ్రం చేసుకుని ఆ నేలపైనే అన్నం వడ్డించుకుని తిన్నారు. ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కడానికి తనకు వచ్చిన పతకాలనూ అమ్ముకోవాల్సి వచ్చింది.

విద్యావేత్త, తత్వవేత్తగా విజయవంతమైన ప్రయాణం సాగించిన రాధాకృష్ణన్ ఆలస్యంగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1931లో లీగ్ ఆఫ్ నేషన్స్ కమిటీ ఫర్ ఇంటలెక్చువల్ కో-ఆపేరేషన్‌కు నామినేట్ అయ్యారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత యూనెస్కోలో(1946-52) ఇండియాకు ప్రాతినిథ్యం వహించారు. అనంతరం సోవియట్ యూనియన్‌కు భారత రాయబారిగా 1949 నుంచి 1952 వరకూ పని చేశారు. 1952లో భారత తొలి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 1962 నుంచి 67 వరకూ భారత రెండవ రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. 1967లో రాష్ట్రపతి పదవి నుంచి విరమణ పొందాక మద్రాసులోని తన నివాసం 'గిరిజ'లో గడిపారు. రాష్ట్రపతిగా మూడోసారి పదవిని నిర్వహించమని కోరినా సున్నితంగా తిరస్కరించారు. 1975 ఏప్రిల్ 17న 86 ఏళ్ల ప్రాయంలో రాధాకృష్ణన్ కన్నుమూశారు.

ఆదర్శం గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముఖద్వారం

ప్రజాశక్తి-గుడిబండ

పచ్చని చెట్లతో ఆహ్లాదకర వాతావరణం.. పరిశుభ్రతతతో కూడిన ప్రాంగణం.. క్రమశిక్షణతో మెలిగే విద్యార్థులతో కలగలిపి గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శంగా నిలుస్తోంది. పాఠశాల ప్రాంగణంలో సుమారు 300కు పైగా మొక్కలు ఉన్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పాఠశాల ప్రాంగణం హరితవణంగా దర్శనిమిస్తోంది. విరబూసిన పూల మొక్కలు ఆహ్లోదాన్ని పంచుతున్నాయి. నాణ్యమైన విద్యతోపాటు మౌలిక వసతులతో కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా గుడిబండ ప్రభుత్వ పాఠశాల నిలుస్తోంది. 20 మందికి టీం లీడర్లుగా నియమించి మొక్కల సంరక్షణ బాధ్యతను విద్యార్థులకు అప్పగించారు.

మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్య

ఉపాధ్యాయులు దాతల సహాయంతో గతంలో ఈ పాఠశాలకు దాదాపు 5 లక్షల రూపాయల విరాళాలను సేకరించి పాఠశాలలో అభివృద్ధి పనులు చేయించారు. గతంలో ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఈశ్వర్‌ప్రసాద్ దాతలు, ఉపాధ్యాయుల సహకారంతో రూ.1.25 లక్షల విలువజేసే తాగునీటి శుద్ధ జల వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటుచేశారు. గతంలో పాఠశాలకు సరైన భవనం సౌకర్యం, ప్రహరీ, తాగునీటి సౌకర్యాలు లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన ఈశ్వర్ ప్రసాద్ రెండేళ్ల కాలంలో పాఠశాల రూపురేఖల్ని మార్చారు. 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణశాతం తదితర వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. మధ్యాహ్న భోజనంపై అప్పటికప్పుడు ఆరా తీసి చర్యలు తీసుకుంటూ మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి భోజనాలు అందించారు. ప్రతి ఏటా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రజల మన్ననలు పొందుతూ వచ్చారు..

డిజిటల్ విద్యాబోధన

అదనపు తరగతి గదులతోపాటు ఉపాధ్యాయుల సమావేశ భవనం, హెచ్ఎం ఛాంబర్ లైబ్రరీ గదులు ఏర్పాటు చేశారు. తరగతుల్లో గాంధీ, అంబేద్కర్, అబ్దుల్ కలాం, వివేకానంద, గౌతమ బుద్ధులు లాంటి మహానుభావుల పేర్లను పెట్టి ప్రతి పాఠశాలకు బయట ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అదనపు గదులతో పాటు శిథిలావస్థకు చేరుకున్న పాత గేటును తొలగించి నూతన గ్రిల్‌తో గేటును ఏర్పాటు చేశారు. కళావేదికకు రంగులు వేయించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

దాతల సహకారంతో మరింత అభివృద్ధి

దాతల సహకారంతో డిజిటల్ విద్యకు అవసరమైన పరికరాలను సమకూర్చుకున్నారు. పాఠశాలలో ల్యాబ్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న చంద్రశేఖర్ విద్యార్థులకు తానూ ఏదో ఒకటి చేయాలన్న తపనతో పాఠశాలలో చదువుతున్న 450 మంది విద్యార్థులకు 20వేల రూపాయలు విలువచేసే టైలు, గుర్తింపు కార్డులను అందజేశారు. పలువురు వివిధ రూపాలుగా ఈ పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు తీసుకున్న గోవిందప్ప సైతం ఈ పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ తనవంతు తోడ్పాటు అందిస్తున్నారు. ఇటీవల కెమిస్ట్రీ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేసి విద్యార్థులకు డిజిటల్ విద్యను అందిస్తున్నారు

తాగునీటి శుద్ధ ప్లాంటు వితరణ

ప్రధానమంత్రి శ్రీ పథకం ద్వారా విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి రూ.5 లక్షల వ్యయంతో నూతన శుద్ధ జల ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ప్రతిఏటా 10 తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచుతూ నిరంతరంగా పాఠశాల అభివద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు గోవిందప్పను పాఠశాల సిబ్బంది, విద్యార్థులను పలువురు అభినందిస్తున్నారు.

పాఠశాలలో నూతనంగా నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్

పాఠశాల ఆవరణంలో పచ్చని చెట్లు

విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలం

గురువుకు వందనం..!

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

ఆదియుగం నుంచి ఆధునిక యుగం వరకు ఆయనే రుషి.. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు.. సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు.. జీవితానికి దిక్సూచి.. ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. అందుకే మన సమాజంలో అమ్మా నాన్నల తర్వాతి స్థానం గురువులకు ఇచ్చారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు. అలాంటి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని సెప్టంబర్ 5వ తేదీన మన దేశంలో జరుపుకుంటాం. ఉపాధ్యాయులు ఏది మంచి ఏది చెడు బోధిస్తారు. విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చి దిద్దుతారు. ఈ క్రమంలో వారికి ఎదురయ్యే సవాళ్లు, కష్టాలు, సమాజంలోని వారి ప్రత్యేక పాత్రను గుర్తించడానికి ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటాం. 'గు' అంటే చీకటి, 'రు' అంటే పోగొట్టేది అని అర్థం. అంటే మనలో అజ్ఞాన పొరలు తొలగించి, జ్ఞానదీప్తిని వెలిగించేవాడు గురువు అన్న మాట. దేవుడు, గురువు పక్క పక్కనే ఉంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తా అన్నారు మహానుభావుడు కబీర్ దాస్.

ఎంతోమంది గురువులు..అందరికి నమస్కారాలు..

ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది గురువులున్నారు. అన్నె సలీవాన్, నాన్సీ ఎట్‌వెల్, హెలెన్ కెల్లెర్, అల్బర్ట్ ఐన్‌స్టీన్, అరిస్టాటిల్, అయాన్ ర్యాండ్, గెలీలియో, న్యూటన్, పైథాగొరస్, కన్‌ఫ్యూసియస్, డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ వంటి ఎంతోమంది విద్యాబోధకులుగా ఆదర్శంగా నిలిచారు. పురాణాల్లో సైతం దక్షిణామూర్తి, విశ్వామిత్రుడు, సాందీపుడు, పరుశురాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణాచార్య, రామకృష్ణపరమహంస వంటి వారిని గురువులుగా పూజించేవారని గ్రంథాలు చెబుతున్నాయి.

టీచర్స్ డే
శుభాకాంక్షలు
జిల్లా అధికారులకు
మండల విద్యధికారులకు
మరియు మండలములోని
తోటి ఉపాధ్యాయులకు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
గోపాల్
ప్రధానోపాధ్యాయులు జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్
పూలేరు గ్రామము, గోరంట్ల మండలం
జయపాల్ యాదవ్
స్కూల్ కమిటీ చైర్మెన్ జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్
పూలేరు గ్రామము, గోరంట్ల మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది.
భావి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే మా తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు తెలుపుతూ....
మాడ్రన్ స్కూల్ ప్రిన్సిపల్ మరియు
ఉపాధ్యాయుల బృందం, అగలి మం॥

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది.
భావి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే మా తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు తెలుపుతూ....
కె.జి.బి.వి స్కూల్
ఉపాధ్యాయుల బృందం, అగలి


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది.
భావి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే మా తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు తెలుపుతూ....
డా॥ సర్వేపల్లి
రాధాకృష్ణన్ గారు
మాతా ఇంగ్లీష్ మీడియం స్కూల్,
మడకశిర మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా అధికారులకు
మండల విద్యధికారులకు
మరియు మండలములోని
తోటి ఉపాధ్యాయులకు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
నీలం అశోక్
పధానోపాధ్యాయులు మోడల్ స్కూల్,
పాలసుద్రం గ్రామం, గోరంట్ల
ఈ.శేషాద్రి
ఉపాధ్యాయులు
కె.నాగభూషణ
ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
నేటి బాలలే రేపటి భావి పౌరులుగా భావించి, ఉత్తమ విద్యను అందించడంతో పాటు సమాజంలో ఏ విధంగా
నడుచుకోవాలో.. దేశానికి ఏ విధంగా ఉపయోగపడాలో నేర్పించి, యువతను సన్మార్గంలో నడిపిస్తున్న ఉపాధ్యాయ
బృందానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రాధబాయి
ఉపాధ్యాయులు,
జి.వెంకటసుబ్బారెడ్డి
ఉపాధ్యాయులు,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
ఆర్.గొల్లహట్టి, రొళ్ళ మం॥
గట్టి శ్రీనివాసులు
ప్రాధానోపాధ్యాయుడు,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
రత్నగిరి, రొళ్ళ మం॥
సి.అరుణ
ప్రధానోపాధ్యాయురాలు,
జి.తారకరామి రెడ్డి
ఉపాధ్యాయుడు,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
ముకడమనపల్లి, అగలి మం॥
మైలారప్ప
ప్రిన్సిపల్,
డా॥అంబేద్కర్ గురుకుల పాఠశాల,
రొళ్ళ మం॥
డి.లలిత
ఉపాధ్యాయురాలు,
ప్రాథమికోన్నత పాఠశాల,
అవినకుంట, రొళ్ళ మం॥
సరస్వతి
ఉపాధ్యాయురాలు,
కె.గొల్లహట్టి, రొళ్ళ మం॥
పి.శాంతమూర్తి
ఉపాధ్యాయుడు,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
నల్లరాయనపల్లి, మడకశిర మం॥
రాము
ప్రధానోపాధ్యాయుడు,
గిరిజ
ప్రధానోపాధ్యాయురాలు,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
మల్లినాయకనహళ్ళి, మడకశిర మం॥
హెచ్.మారుతి ప్రసాద్
ఉపాధ్యాయుడు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
రొళ్ళ మం॥
ఎమ్.ఎన్.
తిప్పేస్వామి
ప్రధానోపాధ్యాయుడు,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
కాకి, రొళ్ళ మం॥

గురు పూజోత్సవ
శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ స్కూల్ టీచర్స్
అసోసియేషన్
నాయకులకు,
ఉపాధ్యాయినీ,
ఉపాధ్యాయులకు,
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు...
ప్రజాశక్తి
45 వ
వార్షికోత్సవం
కాడిశెట్టి శ్రీనివాసులు
APSTA రాష్ట్ర అధ్యక్షులు,
పెనుకొండ

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
మంచి పనులకు పునాది క్రమశిక్షనే
అది పాఠశాలలో ఉపాధ్యాయుల
ద్వారా లభిస్తుంది.
మా తోటి ఉపాధ్యాయుని,
ఉపాధ్యాయులకు
టీచర్స్ డే శుభాకాంక్షలు
వై.సౌజన్య ప్రిన్సిపల్
మరియు సిబ్బంది,
కస్తుర్బా గాంధి బాలికల విద్యాలయం
మరియు జూనియర్ కళాశాల
బుక్కపట్నం, శ్రీ సత్యసాయి జిల్లా

టీచర్స్ డే
శుభాకాంక్షలు
మండల విద్యాశాఖాధికారి
కార్యాలయము
రాజేశ్వరి
ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా
గోపాల్ నాయక్ ఎం.ఇ.ఓ
ధర్మవరం, శ్రీ సత్యసాయి జిల్లా
మండల విద్యాశాఖ అధికారులు, ధర్మవరం

టీచర్స్ డే శుభాకాంక్షలు...
యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర, జిల్లా. పెనుకొండ జోన్,
మండలాల నాయకులకు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు
టీచర్స్ డే శుభాకాంక్షలు...
UTF
ప్రజాశక్తి
45 వ
వార్షికోత్సవం
ఈ.నారాయణస్వామి
UTF శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి,
పెనుకొండ
జి.సి.నరేష్ కుమార్
UTF శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి,
పెనుకొండ
సానిపల్లి గంగాధర్
UTF అధ్యక్షులు,
రొద్దం మండలం


ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
విద్యను నేర్పి విజ్ఞానం. వివేకం నింపి నాగరికత నేర్పించి.
మన జీవితానికి అర్థం తెలిపి మనకు విలువను పెంచి
మన జీవితంలో మానవత్వము వెలుగులు నింపేవారే "గురువు"
మా తోటి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయిలకు
టీచర్స్ డే శుభాకాంక్షలు...
యధునాథరాజు
SA (Eng)
సి.లత
HM
ఎన్.వరప్రసాద్
SA
జి.క్రిష్ణమూర్తి
SA
ఎల్.గోవిందరాజులు
SA
కె.రమణ
SA
కె.సంధ్యారాణి
SA
పి.సబీహా
SA
ఎమ్.పద్మశ్రీ
SGT
ఎస్.శోభా
SGT
ఆర్.రాఘవేంద్రరావు
SA
బి.నీరజ నవనీత
SA
అలుపనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల బృందం, రొళ్ళ మం॥

టీచర్స్ డే శుభాకాంక్షలు
గుడిబండ మండలంలోని ఉపాధ్యాయినీ,
ఉపాధ్యాయులకు టీచర్స్ డే శుభాకాంక్షలు.
గోవిందరాజు నాయక్ (H.M)
మండల పరిషత్
ప్రాథమిక పాఠశాల,
కె.జి.ఎన్.పాళ్యం, గుడిబండ మం॥
శివానాయక్ (H.M)
మండల పరిషత్
ప్రాథమిక పాఠశాల,
జవనడుకు, గుడిబండ మం॥
ప్రణయ (H.M)
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
ఉపాధ్యాయబృందం,
వీరజ్జనపల్లి గుడిబండ మం॥
అశ్వినీ (H.M)
మండల పరిషత్ ప్రాథమిక
పాఠశాల బృందం, నాచేపల్లి
గుడిబండ మం॥
వి.రామమోహన్ (H.M)
మండల పరిషత్ ప్రాథమిక
పాఠశాల బృందం, నాచేపల్లి
గుడిబండ మం॥
వెంకటలక్ష్మి (H.M)
మండల పరిషత్ ప్రాథమిక
పాఠశాల బూదిపల్లి,
గుడిబండ మం॥
ప్రసన్న కుమార్ (H.M)
మండల పరిషత్ ప్రాథమిక
పాఠశాల ఉపాధ్యాయ బృందం,
హిరేతూర్పి, గుడిబండ మం॥
కార్తిక్
మండల పరిషత్
ప్రాథమిక పాఠశాల,
కురబరపల్లి, గుడిబండ మం॥
శంకర్ నాయుడు (H.M)
మండల పరిషత్
ప్రాథమిక పాఠశాల,
బి.టి పల్లి, గుడిబండ మం॥
శ్రీనివాసులు (H.M)
మండల పరిషత్
ప్రాథమిక పాఠశాల,
ఫళారం, గుడిబండ మం॥
సి.నారాయణ నాయక్ (H.M)
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
ఉపాధ్యాయుల బృందం, శంకరగల్లు
గుడిబండ మం॥
జి.రమేష్ (H.M)
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
ఉపాధ్యాయుల బృందం, కె.డి.పాళ్యం,
గుడిబండ మం॥
హెచ్. ప్రదీప్ కుమార్ (H.M)
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
బృందం, జంబులబండ
గుడిబండ మం॥

టీచర్స్ డే
శుభాకాంక్షలు
జిల్లా అధికారులకు మండల విద్యాధికారులకు
మరియు మండలములోని తోటి ఉపాధ్యాయులకు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
బి.ఈశ్వర ప్రసాద్
H.M, Z.P.H.S బాయ్స్ స్కూల్, గోరంట్ల

టీచర్స్ డే
శుభాకాంక్షలు
విద్యను నేర్పి విజ్ఞానం వివేకం నింపి నాగరికత
నేర్పించి. మన జీవితానికి అర్థం తెలిపి మనకు
విలువను పెంచి మన జీవితంలో మానత్వపు
వెలుగులు నింపినవారే "గురువు"
రమేష్ బాబు
టీచర్, అనంతపురం జిల్లా

టీచర్స్ డే
శుభాకాంక్షలు
మంచి పనులకు పునాది క్రమశిక్షనే
అది పాఠశాలలో ఉపాధ్యాయుల
ద్వారా లభిస్తుంది.
మా తోటి ఉపాధ్యాయుని,
ఉపాధ్యాయులకు
టీచర్స్ డే శుభాకాంక్షలు
మీ అభిమాని
మడకశిర మండలం

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
KABADDI LEAGUE
విద్య నేర్పి, విజ్ఞానం, వివేకం నింపి,
నేటి బాలులే రేపటి భావి భారత పౌరులుగా
తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పన్నారాసు మహేష్ టీచర్
MPPS పాఠశాల, మదిరేబైలు, బుక్కపట్నం
మండలం, శ్రీ సత్యసాయి జిల్లా

టీచర్స్ డే
శుభాకాంక్షలు
మంచి పనులకు
పునాది క్రమశిక్షనే
అది పాఠశాలలో ఉపాధ్యాయుల
ద్వారా లభిస్తుంది.
మా తోటి ఉపాధ్యాయుని,
ఉపాధ్యాయులకు
టీచర్స్ డే శుభాకాంక్షలు
అబ్బాస్ హెడ్‌మాస్టర్
నాగరాజు సోషియల్
యోగేంద్రనాథ్ సైన్స్
దుర్గప్రసాద్ బయాలజి
హేమావతి లెక్కలు
మౌలాలి తెలుగు
కృష్ణవల్లి తెలుగు
శ్రీదేవి హింది


టీచర్స్ డే
శుభాకాంక్షలు
మంచి పనులకు పునాది క్రమశిక్షనే
అది పాఠశాలలో ఉపాధ్యాయుల
ద్వారా లభిస్తుంది.
మా తోటి ఉపాధ్యాయుని,
ఉపాధ్యాయులకు
టీచర్స్ డే శుభాకాంక్షలు
SUCCESS
E.M.School
Recognised byA.P
Nursery to 10th class
Thilak Nagar, Guntakal-515801

టీచర్స్ డే
శుభాకాంక్షలు
విద్యను నేర్పి విజ్ఞానం
వివేకం నింపి
నాగరికత నేర్పించి.
మన జీవితానికి అర్థం తెలిపి
మనకు విలువను పెంచి
మన జీవితంలో మానత్వపు
వెలుగులు నింపినవారే
"గురువు"
జిల్లా ఉన్నతాధికారులకు,
విధ్యాశాఖ అధికారులకు,
ప్రభుత్వ ఉపాధ్యాయులకు,
గురువులందరికి,
ఉపాధ్యాయదినోత్సవ
శుభాకాంక్షలు
ఉమాదేవి
శ్రీ పీఠం వ్యవస్థాపకురాలు, అనంతపురం


టీచర్స్ డే శుభాకాంక్షలు
గురుబ్రహ్మ గురువిష్ణు, గురుదేవో, మహేశ్వరహః,
గురుసాక్షత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః
ఉపాధ్యాయుల దినోత్సవ
శుభాకాంక్షలు
ముడిండ్ల విశ్వనాథ్
హెచ్.ఎమ్, జెడ్.పి.హెచ్.ఎస్.
ప్రధానోపాధ్యాయులు
చియ్యేడు, అనంతపురం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ఎం.సుధాకర్
యు.టి.ఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు
శ్రీసత్యసాయి జిల్లా
శెట్టిపి జయచంద్రరెడ్డి
యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు ,
శ్రీసత్యసాయి జిల్లా
గురుబ్రహ్మ గురువిష్ణు, గురుదేవో, మహేశ్వరహః,
గురుసాక్షత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః
ఉపాధ్యాయుల దినోత్సవ
శుభాకాంక్షలు
ఆర్.రామకృష్ణ నాయక్

టీచర్స్ డే శుభాకాంక్షలు
విద్యను నేర్పి విజ్ఞానం వివేకం నింపి నాగరికత
నేర్పించి. మన జీవితానికి అర్థం తెలిపి మనకు
విలువను పెంచి మన జీవితంలో మానత్వపు
వెలుగులు నింపినవారే "గురువు"
వి.నరసింహ మూర్తి
ఎం.పి.పి స్కూల్ మైనగానపల్లి,
గుడిబండ మండలం

టీచర్స్ డే శుభాకాంక్షలు
విద్యను నేర్పి విజ్ఞానం వివేకం నింపి
నాగరికత నేర్పించి. మన జీవితానికి
అర్థం తెలిపి మనకు విలువను పెంచి
మన జీవితంలో మానత్వపు వెలుగులు
నింపినవారే "గురువు"
నిజలింగప్ప
ఉపాధ్యాయుడు, మండల పరిషత్
ప్రాథమిక పాఠశాళ రాళ్ళపల్లి, గుడిబండ (మ)

టీచర్స్ డే
శుభాకాంక్షలు
మంచి పనులకు పునాది క్రమశిక్షనే
అది పాఠశాలలో ఉపాధ్యాయుల
ద్వారా లభిస్తుంది.
మా తోటి ఉపాధ్యాయుని,
ఉపాధ్యాయులకు
టీచర్స్ డే శుభాకాంక్షలు
బి.నరసింహప్ప
ప్రధానోపాధ్యాయుడు మండలం పరిషత్
ప్రాథమిక పాఠశాల, హరేసముద్రం

టీచర్స్ డే శుభాకాంక్షలు
గురుబ్రహ్మ గురువిష్ణు, గురుదేవో, మహేశ్వరహః,
గురుసాక్షత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః
ఉపాధ్యాయుల దినోత్సవ
శుభాకాంక్షలు
శ్రీనివాసులు
టీచర్. అనంతపురం జిల్లా

టీచర్స్ డే
శుభాకాంక్షలు
గురుబ్రహ్మ, గురువిష్ణు,
గురుదేవో, మహేశ్వరహః,
గురుసాక్షత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురువే నమః
జిల్లా ఉన్నతాధికారులకు,
విద్యాశాఖ అధికారులకు,
ప్రభుత్వ ఉపాధ్యాయులకు,
గురువులందరికి,
ఉపాధ్యాయదినోత్సవ
శుభాకాంక్షలు
బండారు శంకర్
MEF జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి, అనంతపురం

టీచర్స్ డే
శుభాకాంక్షలు
విద్యను నేర్పి విజ్ఞానం వివేకం నింపి
నాగరికత నేర్పించి. మన జీవితానికి
అర్థం తెలిపి మనకు విలువను పెంచి
మన జీవితంలో మానత్వపు వెలుగులు
నింపినవారే "గురువు"
గోపాల్
హెచ్.ఎం, మండల పరిషత్ ప్రాథమిక
పాఠశాల, చిగతూర్పి , గుడిబండ మండలం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు

♦ విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యాబోధన అందించేలా ప్రణాళికలు

♦ ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తాం

♦ శ్రీసత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి బి.క్రిష్టప్ప

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

డిఇఒ బి.క్రిష్టప్ప

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల నేపథ్యంలో జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతా ప్రమాణాలు పెంచి విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించేలా ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి(డిఇఒ) జి.క్రిష్టప్ప తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్యాబోధన, ఇతర సదుపాయాలపై ఆయన ప్రజాశక్తితో పలు విషయాలు పంచుకున్నారు. జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకున్నాం. నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారు. పాఠశాలల ప్రారంభం రోజునే అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారం, టై, షూస్, తదితర విద్యాసామగ్రిని అందించాం. ఈ ఏడాది సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను విద్యార్థులకు అందించడం మరింత కలిసిసొచ్చింది. మధ్యాహ్న భోజనం నాణ్యతగా అందించేందుకు అన్ని చర్యలూ చేపట్టాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ ఎదురు కాకుండా అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, బల్లలు, తదితర సౌకర్యాల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపట్టాం.

ప్రశ్న : జిల్లాలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు ఎన్ని ఉన్నాయి?

డిఇఒ : జిల్లాలో మొత్తం 2,011 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో ఆదర్శ పాఠశాలలు-10, ప్రాథమిక పాఠశాలలు-1,527, ప్రాథమికోన్నత పాఠశాలలు-226, ఉన్నత పాఠశాలలు-249. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

ప్రశ్న : ఈ ఏడాది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడానికి తీసుకున్న చర్యలు ఏమిటి.?

డిఇఒ : ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది గణనీయంగా విద్యార్థులు చేరేందుకు ముందస్తు చర్యలు చేపట్టాం. వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయులు, విద్యాధికారులు ఆయా గ్రామాల పరిధిలో పరిధిలో పర్యటించి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వం అందించే విద్యపై తల్లితండ్రుల్లో నమ్మకం పెరిగేలా చర్యలు తీసుకున్నాం. అందులో భాగంగానే ప్రభుత్వం ఉచితంగా అందించే పుస్తకాలు, బ్యాగులు, ఇతర కిట్ల తదితర వాటి గురించి తెలియజేశాం. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడానికి తగిన ప్రణాళికలు చేపట్టాం. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యా బోధనను ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్నాం. వీటిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్చడానికి ఆసక్తి కనబరిచారు. దాని వల్ల ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగింది.

ప్రశ్న : విద్యాహక్కు చట్టం మేరకు ప్రయివేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులు ప్రవేశానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు..?

డిఇఒ : విద్యా హక్కు చట్టం మేరకు ప్రయివేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ప్రవేశాలు ఉండాలి. ఆ నిబంధన మేరకు విద్యార్థులు ఏ పాఠశాలలోనైనా చేరే అవకాశం ఉంటుంది. ఈ నిబంధనలు పాటించాలని విద్యా సంవత్సరం ప్రారంభంలోనే జిల్లాలోని అన్ని ప్రయివేటు పాఠశాలల యాజామాన్యాలకు తెలియజేశాం. ఈ మేరకు ప్రయివేటు పాఠశాలల్లో పేద విద్యార్థులను ప్రయివేటు పాఠశాలల్లో చేర్పించేందుకు జిల్లా విద్యాశాఖ కృషి చేసింది.

ప్రశ్న : జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు ఎలా జరిగాయి?

డిఇఒ : విద్యా సంవత్సరం ప్రారంభంలోనే జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను ప్రభుత్వ చేపట్టింది. ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా బదిలీ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాం. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయుల కోరిక మేరకు బదిలీలు జరిగాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 2వేల మందికి పైగా ఉపాధ్యాయ బదిలీలు జరిగాయి. ఇటీవలే ప్రభుత్వం మెగా డీఎస్సీని నిర్వహించింది. ఇందులో భాగంగా పలువురు ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికయ్యారు. డీఎస్సీ పరీక్షల ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు పాఠశాలల్లో చేరితే ప్రభుత్వ విద్యా బోధన మరింత మెరుగుపడుతుంది.

ప్రశ్న : గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్ష ఫలితాలు ఎలా ఉన్నాయి? మెరుగైన విద్యా విధానం కోసం చేపట్టే చర్యలు ఏమిటి?

డిఇఒ : గత విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదు. ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించడం కోసం అవసరమైన ప్రణాళికలను ఇప్పటి నుంచే చేపట్టాం. పది విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నాం. గతేడాది పరీక్ష ఫలితాలపై సమీక్షించుకొని ఎక్కడ లోపం ఉందో సరిదిద్దుకుని 2025-26 విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించడానికి అవసరమైన చర్యలు తీసుకుని ముందుకు సాగుతున్నాం.

ప్రశ్న : బడి బయట పిల్లలను బడిలో చేర్పించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు.?

డిఇఒ : జిల్లా వ్యాప్తంగా మండల విద్యాశాఖ అధికారుల సమాచారం మేరకు ఎంత మంది బడ మానేశారు.. అందుకు కారణాలు ఏమిటి అనే విషయాలను పరిశీలించాం. విద్యా సంవత్సరం ప్రారంభానికే ముందునే బడిబయట ఉన్న బడిఈడు పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడాం. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని తెలియజేసి వారిని బడిలే చేర్పించేలా తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి.

దృశ్య వీక్షణ.. విద్యా బోధన..!

ప్రొజెక్టర్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో బోధన

యూట్యూబ్‌లోనూ తెలుగు పాఠాలు

ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న దృశ్య బోధన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రస్తుతం సాంకేతిక రంగం కొత్తపుంతలు తొక్కుతోంది. గతంలో కంప్యూటర్ వాడడమే గగనం. ఇప్పుడు చిన్న పిల్లలు సైతం అలవోకగా కంప్యూటర్‌ను వినియోగిస్తున్నారు. కంప్యూటర్‌తో సమానమైన స్మార్ట్‌ఫోన్‌ను అంతే సులువుగా వాడేస్తున్నారు. ఇలా సాంకేతికతే విద్యాబోధనలోనూ ఉపయోగ ీపడుతోంది. జిల్లాలోని పలు పాఠశాలల్లో పాఠాలకు సాంకేతికతను జోడించి ప్రొజెక్టర్ ద్వారా విద్యాబోధన చేస్తున్నారు. దృశ్యరూపంలో చెప్పే ఏవిషయాన్నైనా చిన్నారులు చక్కగా అర్థం చేసుకోవడంతో పాటు బాగా గుర్తుంచ ుకుంటారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యావిధానానికి శ్రీకారం చుట్టారు. గతంలో కార్పొరేట్ పాఠశాలలకే పరిమితమైన ఈ దృశ్య పఠనం ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనూ అమలు చేస్తున్నారు.

పాఠ్య పుస్తకాల్లోని పాఠ్యాంశాలను నల్లబల్లపై రాయడం.. విద్యార్థులతో చదివించడం.. నోటు పుస్తకాల్లో రాసుకోవడం... ఇంటికెళ్లాక వాటిని చదవడం.. రాకుంటే బట్టీ పట్టే విధానం లాంటి రోజులు మారాయి. శ్రవణం కంటే.. 'దృశ్యం'తో జ్ఞాపకం ఉంటాయని ఎన్నో పరిశోధనల ద్వారా నిజమైంది. ఈ రకంగా విద్యార్థులకు పాఠాలను మెదడులోకి ఎక్కించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో దృశ్య పఠనం ద్వారా విద్యాబోధనను చేస్తున్నారు. జిల్లాలోని అనంతపురం, ధర్మవరం, కళ్యాణదుర్గం, కదిరి, ప్రాంతాల్లోని కొన్ని పాఠశాలల్లో దృశ్య పఠనం ద్వారా విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నారు.

దృశ పఠనం ఇలా...

పుస్తకాల్లోని పాఠాలను దృశ్యాల ద్వారా తెలియజేసేలా తయారు చేస్తారు. దానిని ల్యాప్‌టాప్‌లో నిక్షిప్తం చేసి, ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు చూపిస్తారు. ముఖ్యంగా తెలుగు మాధ్యమంలో వీటిని ఎక్కువగా విద్యార్థులకు చూపిస్తున్నారు. వారంలో ఒక రోజు దీనికి కేటాయించి బోధన అందిస్తున్నారు. ఇక ఇంటర్‌నెట్ సాయంతోనూ పాఠాలను విద్యార్థులకు చేరువ చేస్తున్నారు. యూ ట్యూబ్‌లో పదో తరగతి పాఠాలు ఉంటాయి. వాటిని యథావిధిగా విద్యార్థులు అందరూ వీక్షించే ఏర్పాటు చేస్తారు. దృశ్య పఠనం మంచి ఫలితలను ఇస్తుండడంతో మరిన్ని పాఠశాలల్లో ఈ విధానం అమలు చేసేలా విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

పాఠ్యాంశాలన్నీ దృశ్య రూపంలోనే..

పదో తరగతి తెలుగు సబ్జెక్టులోని పద్య పాఠ్యాంశాలను కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసి, కథకు అనుగుణంగా బొమ్మలను తయారు చేసి, ప్రొజెక్టర్ సాయంతో తరగతి గోడలపై పాఠాలు బోధిస్తున్నారు. దృశ్యరూపంలో బోధన వల్ల పాఠ్యాంశాలు సులువుగా అర్థమవుతున్నాయని విద్యార్థులు చెప్పుతున్నారు. విద్యార్థుల ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు అన్ని సబ్జెక్టులను కంప్యూటర్‌లో చిత్రాలు, పదాల ద్వారా పాఠాలు తయారు చేశారు. తెలుగుతోపాటు చరిత్ర, సైన్స్, బయాలజీ, జనరల్ నాలెడ్జ్ తదితర సబ్జెక్టులను ప్రొజెక్టర్ సాయంతో దృశ్యరూప పాఠాలుగా బోధిస్తున్నారు. ఈ విధానం మంచి ఫలితాలను ఇస్తుండడంతో భవిష్యత్తులోనూ దీనిని ఇలాగే కొనసాగించాలని విద్యాశాఖ భావిస్తోంది.

భారతదేశంలో తొలి ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం..ఆడపిల్లల చదువుల కోసం కషి చేసిన మహిళా మణిపూస భారతదేశంలోనే మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే.. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం. భారతదేశం మొట్టమొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతిగా సేవలందించిన సర్వేపల్లి రాధాకష్ణన్ జన్మదినం రోజునే టీచర్స్ డేగా జరుపు కుంటున్నాం. ఈ సమయంలో భారతదేశంలోని తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతులేని వివక్షలను ఎదుర్కొంటూ ఆడపిల్లల చదువుల కోసం పోరాడిన మహానుభావురాలు సావిత్రీబాయి పూలే. మహిళా సాధికారతకు నిరంతరం తపించిన మమనీయురాలు ఆమె.

సావిత్రిబాయి పూలే మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నైగాన్ గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబంలో 1831, జనవరి 3న జన్మించిన ఆమె మొదటి ఫెమినిస్టగా.. మహారాష్ట్రలో సామాజిక సంస్కరణ ఉద్యమ కార్యకర్త. భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. ఈమెకు చిన్నవయసులోనే జ్యోతిబాపూలేతో వివాహం చేశారు. జ్యోతిరావ్‌కు పుస్తకాలు చదవటం అంటే ప్రాణం. పిల్లలందరూ చదువుకోవాలని ఆకాంక్షించేవారు. ఇదేరకమైన ఆలోచనతో సావిత్రిబాయి పూలే ఉండేవారు. అలా పూలే దంపతులు ఇద్దరూ అణగారిని వర్గాల పిల్లలకు చదువు చెప్పాలనుకున్నారు. ముఖ్యంగా సావిత్రిబాయి పూలే ఆడపిల్లల చదువుల కోసం చేసిన కషి గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. కేవలం పిల్లలకు పాఠాలు చెప్పటమే కాదు ఆడపిల్లలకు కష్టం వచ్చింది అంటే నేనున్నాననే వారు. అలా దంపతులు ఇద్దరు కలిసి మొదటిసారిగా భారతదేశంలో గర్ల్స్ స్కూల్‌ను స్థాపించారు.

మహిళా విద్యకోసం ప్రయత్నించే క్రమంలో సావిత్రిబాయి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. ఆమెను అంటరానివ్యక్తిగా చూసేవారు. రోడ్డుమీద వెళుతుంటే పేడ నీళ్ల కొట్టేవారు. కానీ ఆమె ఏమీ ప్రశ్నించేది కాదు. అస్సలు సమాధానం కూడా చెప్పేది కాదు. అలాగని ఆడపిల్లలకు చదువు చెప్పటం ఆపేది కాదు. తమ సంఘం నుంచి బహిష్కరణకు గురైనప్పటికీ ఆమె మాత్రం ఆడ పిల్లలు చదువుకునేందుకు బాటలు వేశారు. తన భర్తతో కలిసి బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించి ఆ తర్వాత అలాంటి 18 పాఠశాలలను స్థాపించి అందరి మన్ననలను అందుకున్నారు. మొదటి బాలికల పాఠశాలకు కేవలం 9 మందే వచ్చేవారు. వారికే సావిత్రీబాయి పాఠాలు బోధించేవారు. ఆ బాలికలు చదువు మానేయకుండా ఉండాలని వారికి స్టైఫండ్ పేరిట కొంత డబ్బు ఇచ్చేవారు. వారి సొంత డబ్బునే ఇచ్చేవారు. 18 ఏళ్ల వయసు లోనే విద్యా ఉద్యమం చేపట్టిన మొదటి ఉపాధ్యాయురాలిగా ఆమె చరిత్ర సష్టించారు. సమాజంలో ఎదురవుతున్న అవమానాలను సైతం లెక్కచేయకుండా మహిళలతో పాటు బడుగు బలహీనవర్గాల కోసం పోరాటం చేశారు. మహిళా సేవామండల్‌ను స్థాపించి మహిళలను చైతన్య పరిచారు. వితంతువులకు వివాహాలు చేసేవారు. అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె స్కూల్ ప్రారంభించారు. ఆమె విప్లవ ప్రసంగాలు ఆనాటి మహిళల్లో ఎందరికో స్ఫూర్తిని కలిగించాయి. సావిత్రీబాయి మార్చి 10, 1897లో మరణించారు. అప్పుడు ఆమె వయస్సు 66 ఏళ్లు. అసమానతలు, విమర్శలు, వివక్షలను ఎదిరించి ఆమె భారతదేశంలో మహిళా ఉపాధాయురాలిగా చరిత్రపుటల్లో స్థానం సంపాదించుకున్నారు.

జాతీయ విద్యా విధానం - సమస్యలు, ప్రత్యామ్నాయాలు

మాజీ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

నూతన విద్యా విధానం

2020 విద్యా వ్యాపారం రద్దు కోసం ఎటువంటి ప్రతిపాదనా చేయలేదు. ఆపైన ప్రభుత్వ విధులను ప్రైవేటు యాజమాన్యాలకు దారాదత్తం చేసే ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం విధానాలను విస్తరించాలని ప్రతిపాదిస్తుంది. కార్పొరేట్ పెట్టుబడులను, విదేశీ పెట్టుబడులను విద్యారంగంలోకి ఆకర్షించాలని, విశ్వవిద్యాలయాలు తమ నిధులను తామే సమకూర్చుకోవాలని, అందుకోసం విద్యార్థుల ఫీజులు పెంచాలని నూతన విద్యా విధానం ప్రతిపాదిస్తుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలి. విద్యారంగంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామి విధానాలను రద్దు చేయాలి. విద్యను వ్యాపారానికి దూరంగా ప్రభుత్వ రంగంలో విస్తరించాలి.

విద్యకు నిధులు కేటాయింపు

విద్యారంగానికి జిడిపిలో ఆరు శాతం కేటాయిస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలి వ్యక్తులు, కుటుంబాలు చేసే ప్రైవేట్ ఖర్చులు ఇందులో గణించరాదు. కేంద్ర బడ్జెట్లో కనీసం 10శాతం బడ్జెట్ కేటాయించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాశాఖ ద్వారా కనీసం 20శాతం, సంక్షేమ శాఖ ద్వారా కనీసం 10శాతం బడ్జెట్ కేటాయించాలి ప్రభుత్వం నిధులను ప్రభుత్వ సంస్థల ద్వారానే ఖర్చు చేయాలి. కేజీ నుండి పీజీ పరిశోధన స్థాయి వరకు ఉచిత విద్య అందించాలి.

విద్యాహక్కు

నూతన విద్యా విధానం రాజ్యాంగపరంగా విద్య హక్కును 6- 14 సంవత్సరాల వయో పరిమితి నుంచి 3- 18 సంవత్సరాల వయోపరిమితికి విస్తరించే ప్రతిపాదన చేయలేదు. విద్యా హక్కు చట్టాన్ని సెకండరీ విద్యకు విస్తరించడం గురించి మాత్రమే ప్రతిపాదించింది. 18వ యేట వరకు విద్యను బాలలు ప్రాథమిక హక్కుగా గుర్తించాలి. ఆ మేరకు రాజ్యాంగంలో 21 అధికారాన్ని సవరించాలి. పూర్వ ప్రాథమిక విద్య, ఎలిమెంటరీ విద్య, సెకండరీ విద్య, హయ్యర్ సెకండరీ విద్య, ఉచితంగా కామన్ స్కూల్ విధానం ద్వారా సమాన ప్రమాణాలతో అందరికీ అందించాలి. పదో తరగతి తర్వాత ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ, ఒకేషనల్ కోర్సుల్లో ఏదో ఒక దానిలో విద్యార్థి చదువు కొనసాగించేటట్లు చూడాలి.

ప్రీ ప్రైమరీ విద్య

నూతన విద్యా విధానంలో ప్రతిపాదించినట్లు అంగన్వాడీల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించడం సాధ్యమయ్యే విషయం కాదు. అంగన్వాడీలు అందుకు స్థాపించబడలేదు. అంగన్వాడీలను పాఠశాల ఆవరణలోకి మార్చినా వచ్చే ప్రయోజనం స్వల్పమే. అంతేకాకుండా పూర్వ ప్రాథమిక వయోపరిమితిని 3- 5 సంవత్సరాలు అనికాక 4- 5 సంవత్సరాల పేర్కొనడం నూతన విద్యా విధానం-2020లో ఉన్న మరొక సమస్య. 3- 5 సంవత్సరాల వయోపరిమితి బాలలకు ప్రమాణాలు గల పూర్వ ప్రాథమిక విద్య అందించడానికి పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయిని పర్యవేక్షణ కింద నడిచే శిశు సంరక్షణ మరియు విద్యాకేంద్రాలే (ఇసిసిఇ) సరైనవి. అందుకని 3- 5 వయోపరిమితిని బాలలకు తగిన వాస్తవీకరణ చట్టం ద్వారా విద్య, ఆహార, సంరక్షణ హక్కులు గ్యారంటీ చేయాలి.

ప్రైమరీ విద్య

తక్కువ మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలను మూసివేయాలని, విలీనం చేయాలని నూతన విద్యా విధానం-2020 చేసిన ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి. వందశాతం నమోదు, వంద శాతం నిలుపుదలకు అవసరమైన విద్యార్థి మద్దతు చర్యలను ముందుగా తీసుకోవాలి. చట్టాలను ఉల్లంఘిస్తున్న ప్రైవేటు పాఠశాలలను సందర్భాన్ని బట్టి మూసివేయడం గాని, స్వాధీనం చేసుకోవడంగాని చేయాలి. ఈ రెండు చర్యలు తరువాత మాత్రమే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల నికర నమోదుపై సరైన అంచనాలకు రావడం సాధ్యమవుతుందనే విషయం గుర్తించాలి. 1, 3, 5 కిలోమీటర్ల కనిష్ట దూర నిబంధనలను తప్పక పాటించాలి. అటువంటి హామీని నూతన విద్యా విధానం-2020 ఇవ్వలేదు. ఎస్సీ, ఎస్టీ కాలనీల పాఠశాలల విషయంలో, రహదారుల సమస్య ఉన్న సందర్భాల్లోనూ మినహాయింపులు కొనసాగించాలి. ప్రాథమిక పాఠశాలలో మెరుగైన విద్యా ప్రమాణాల కోసం 20:1 విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తిని అమలుచేయాలి. నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలు మూసివేత, విద్యార్థి మద్దతు చర్యల ద్వారా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నమోదు పెరగడం, 20 :1 ద్వారా ఉపాధ్యాయులు పెరిగితే ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు అనే పరిస్థితి ఏర్పడగలదు. అంతేగాని తరగతికి ఒక ఉపాధ్యాయుని కోసం పాఠశాలలు విలీనం చేయడం సరైన పరిష్కారం కాదు.

డిటెన్షన్ పాలసీ

6వ తరగతి నుంచే డిటెన్షన్ పాలసీని అమలు చేయాలని నూతన విద్యా విధానం-2020 ప్రతిపాదిస్తుంది. ప్రాథమిక పాఠశాలలను సరిగా నిర్వహించకపోవడం వలన 6వ తరగతితో బడుగు, బలహీన వర్గాల బాలలు పెద్దఎత్తున పరీక్షలు ఫెయిల్ అవుతారు. పాఠశాలల పరిస్థితులు మెరుగుపరచటానికి బదులు అవకాశాలు కల్పించినా, సామాజిక కారణాల వలన చాలామంది అందుకోలేరని నూతన విద్యా విధానం ప్రకటిస్తూ తన మనువాద కులతత్వాన్ని బయటపెట్టుకుంది. 6వ తరగతిలో అర్హత పరీక్షలు, సమర్థత (అప్టిట్యూడ్) పరీక్షలు పెట్టి తప్పిన వారిని కౌన్సిలింగ్ ఇప్పించి మరీ సాధారణ విద్య నుండి నైపుణ్య విద్యకు పంపాలని ఈ నూతన విద్యా విధానం సూచనప్రాయంగా ప్రతిపాదిస్తుంది. ఈ ఆలోచనను, ప్రతిపాదనలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. నాన్ డిటెన్షన్ విధానాన్ని 10వ తరగతి వరకు కొనసాగించాలి. 'విద్యార్థి పరీక్ష తప్పుడు, విద్యా వ్యవస్థే పరీక్ష తప్పుతుంది' అనే విషయాన్ని ముందుగా గుర్తించాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన వసతులు కల్పించి తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలి. ప్రతీ విద్యార్థి విజయం సాధించేటట్లు చేసే బాధ్యత ప్రభుత్వానిది, ఉపాధ్యాయులది అని విద్యా విధానకర్తలు గుర్తించాలి.

రెండు స్థాయిల విద్య

నూతన విద్యా విధానంలో ప్రతిపాదించబడిన 'పాఠశాలలో రెండు స్థాయిల విద్య' లెవెల్-ఎ, లెవెల్-బి అనే విధానాన్ని విడనాడాలి. 10వ తరగతి వరకు విద్యార్థులందరికీ ఒకే రకమైన విద్య అందించాలి. గణితం, ఆంగ్లం, విజ్ఞానశాస్త్రం అనే అధ్యయన విషయాలలో అఖిల భారత స్థాయిలో సిలబస్ రూపొందించే ఆలోచన విడనాడాలి. పాఠశాల సిలబస్ ఆయా రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాలు నిర్ణయించుకునే స్వేచ్ఛ ఉండాలి. పాఠశాల పాఠ్యప్రణాళికను అఖిల భారత స్థాయిలో కేంద్రీకరించడం ఫెడరల్ సూత్రాలకు విరుద్ధమైనది.

రిజర్వేషన్లు

నూతన విద్యా విధానం-2020లో రిజర్వేషన్ల గురించి ఎటువంటి ప్రస్తావనా చేయలేదు. రిజర్వేషన్లు కొనసాగుతాయని విద్యావిధానం స్పష్టమైన ప్రకటన చేయాలి. అంతేకాక ప్రైవేటు విద్యా సంస్థలలో కూడా రిజర్వేషన్లు అమలుచేయాలి. ఇప్పుడు ఉన్న స్టైఫండ్లు, స్కాలర్షిప్పులు, ప్రభుత్వ విద్యా సంస్థలలో 'సెల్ఫ్ ఫైనాన్సింగ్ కోర్సులకు రీయింబర్స్మెంట్, వసతి సౌకర్యం కొనసాగుతాయని నూతన విద్యా విధానం ప్రకటించలేదు. ఈ రక్షణ, అనుకూల చర్యలు (అఫెర్మేటివ్ మెజర్స్) కొనసాగించడమే గాక విస్తరించాలి.

ఉన్నత విద్యావకాశాలు

నూతన విద్యా విధానం ఉన్నత విద్యావకాశాలు చాలా పరిమితంగా ఉన్నాయని (అందరూ 23.6 శాతం, ఎస్సీ : 18.5 శాతం, ఎస్టీ:13.3 శాతం) అంగీకరిస్తూనే కొత్తగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు పెట్టేది లేదని ప్రకటిస్తుంది. 2021-22 నాటికి సంబంధిత వయోపరిమితితో నమోదు 30 శాతం చేయాలనే చాల తక్కువ స్థాయి లక్ష్యాన్ని నిర్దేశిస్తుంది. దీనిని కూడా దూరవిద్య ద్వారా సాధించాలని ప్రతిపాదించింది. ప్రభుత్వాల ఆర్థిక శక్తి పెరుగుతున్నకొద్దీ ఉన్నత విద్యావకాశాలు పెంచాలనే భారత రాజ్యాంగం 41 అధికరణం నిర్దేశాన్ని నూతన విద్యా విధానం-2020 పట్టించుకోలేదు. ప్రభుత్వం ఉన్నత విద్య విస్తరణ వ్యతిరేక ఆలోచనలు విరమించాలి. అవసరమైన కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్థాపించాలి. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒక విశ్వవిద్యాలయం స్థాపించాలి. జిల్లాలో ఉన్న ఉన్నత విద్యాసంస్థలన్నింటిని ఆ విశ్వవిద్యాలయ పరిధిలోనికి తీసుకురావాలి. విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించాలి. విశ్వవిద్యాలయాలకు పూర్తి స్వయం ప్రతిపత్తి కల్పించాలి. విశ్వవిద్యాలయాలు ప్రజలకు, విశ్వమేధావి వర్గానికి జవాబుదారీగా ఉండే విధానం తీసుకురావాలి.

అధికార కేంద్రీకరణ

నూతన విద్యా విధానం ప్రతిపాదించిన అఖిల భారత విద్యా సర్వీసు ఆలోచనలను విరమించాలి. నియంత్రణలో ఉండే అటువంటి అధికారుల ద్వారా రాష్ట్రాల విద్యా వ్యవస్థలను పరిపాలించాలనే ఆలోచనలను విరమించాలి. రాష్ట్రాలకు ఫెడరల్ హక్కులు, విశ్వవిద్యాలయాలకు స్వయం ప్రతిపత్తి మౌలికమైన విషయాలు, వాటిని భగ్నం చేసే అన్ని ప్రయత్నాలూ విరమించాలి. దూరవిద్య : నూతన విద్యా విధానం నైపుణ్య విద్యకు (స్కిల్ ఎడ్యుకేషన్) దూరవిద్య (డిస్టెన్స్ అండ్ ఓపెన్ ఎడ్యుకేషన్) కు అలాగే విద్యారంగంలో సమాచార సాంకేతికత (ఐసిటి) కు విపరీతమైన ప్రాధాన్యత ఇచ్చింది. ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి వృత్తి విద్యల గురించిగాని, పాలిటెక్నిక్ వంటి, ఒకేషనల్ కోర్సులు, ఐటిఐల గురించి గాని, వాటి విస్తరణ, అభివృద్ధి గురించి గాని, నూతన విద్యా విధానం గురించి గాని మాట్లాడలేదు. ఇటువంటి నియత విద్యా సంస్థలను నిర్లక్ష్యం చేసి అనియత పద్ధతులలో ఎటువంటి విలువలేని, ఎటువంటి ప్రమాణాలూ గీటురాయి లేని నైపుణ్య విద్య గురించి ఈ నూతన విద్యా విధానం పదేపదే నొక్కి వక్కాణించింది. ఈ నైపుణ్య విద్య వైపు బడుగు బలహీన వర్గాల వారిని పేదలను దారి మళ్లించడమే లక్ష్యమా అనిపిస్తుంది. ఈ నైపుణ్య విద్య ఆలోచనలను విరమించాలి. నియత వృత్తి విద్యలను పటిష్టపరచటం, విస్తరించడం, అవసరమైనన్ని వైవిధ్య కోర్సులను ప్రవేశపెట్టడం అవసరం. నూతన విద్యా విధానం ఒక వైపు ఫీజుల పెంపుదలను ప్రతిపాదిస్తుంది. రెండవ వైపు కొత్త కళాశాలలను, విశ్వవిద్యాలయాలను తెరిచేది లేదని చెబుతోంది. ఆపైన దూరవిద్యను పెద్ద ఎత్తున విస్తరించాలని ప్రతిపాదిస్తోంది. ఇవన్నీ పేదలకు, దళితులకు నష్టదాయకమైన ప్రతిపాదనలే. విద్య కొనుగోలు చేయగలిగే వారికే నియత విద్య, కొనుగోలు చేయలేని వారికి (సు)దూరవిద్య అనే ఆలోచన ఈ నూతన విద్యా విధానంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ప్రతిపాదలను వెనక్కి తీసుకోవాలి. విద్యార్థుల డిమాండ్ మేరకు ప్రభుత్వ రంగంలో కొత్తగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్థాపించి దూరవిద్య పద్ధతిని పరిమితంగానే ఉపయోగించాలి.

భాష విషయం

నూతన విద్యా విధానం మాతృభాషా మాధ్యమం అన్నింటికంటే ఉన్నతమైనదని అంగీకరిస్తూనే ప్రజలు అడుగుతున్నారు కాబట్టి 6వ తరగతి నుంచి ఆంగ్ల మాధ్యమాన్నే అమలు జరపాలని ప్రతిపాదిస్తుంది. 5వ తరగతి వరకు కూడా ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కోరుకుంటే మాతృభాష లేదా ప్రాంతీయ భాషా మాధ్యమాలు అమలు చేయవచ్చని 'ఉదారంగా' వెసులుబాటు కల్పించింది.

పార్లమెంటులో తీర్మానం చేసి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నింటిలో మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని చట్టం చేస్తే ఎవరూ ఆంగ్ల మాధ్యమాన్ని అడగరు. ఆంగ్లాన్ని 1వ తరగతి నుంచే సమర్థవంతంగా బోధిస్తే ఆంగ్ల మాధ్యమంలో చదివిన దానికంటే ఆంగ్లం బాగా వస్తుంది. ప్రభుత్వం ముందుగా ఆంగ్ల భాష బానిసత్వం నుంచి బయటపడాలి. అలాగే ఈ నూతన విద్యా విధానం సంస్కృతం అన్ని భాషల అభివృద్ధికి సహాయం చేసిందని ప్రకటిస్తుంది. ఇది చరిత్ర విరుద్ధమైన విషయం. సంస్కృతం ఆధిపత్యం కాలంలో ప్రజల భాషలు అణగారి పోయాయి అన్నది వాస్తవం. ఈ నూతన విద్యా విధానం ఇటు ఆంగ్లాన్ని అటు సంస్కృతాన్ని ముందుకు తీసుకువచ్చి ప్రజల భాషలకు గోరీ కడుతుంది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి. మాతృభాషా మాధ్యమాన్ని అత్యున్నత స్థాయి వరకు అమలు చేయాలి. ఆంగ్లాన్ని సమర్థవంతంగా బోధించాలి. సంస్కృతాన్ని విశ్వవిద్యాలయ పరిధిలో పరిశోధన ప్రయోజనాల కోసం కొనసాగించాలి.

పదిలం చేసుకుందాం..!

ప్రజాశక్తి-అనంతపురం

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులపై చదువు ఒత్తిడి ఎక్కువవుతోంది. పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. అయితే పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించడంతోపాటు భవిష్యత్తును తీర్చిదిద్దుకునే అవకాశం విద్యార్థుల చేతుల్లోనే ఉంది. చెడు వ్యసనాలు, తాత్కాలిక వినోదాలు విద్యార్థులను అంధకారంలోకి నెట్టేస్తున్నాయి. ఎంతోమంది విద్యార్థులు అమూల్యమైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. అలా కాకుండా పరీక్షా కాలంలో కొన్నింటికి దూరంగా ఉంటే అనుకున్న ఫలితాలు సాధించడం కష్టం కాదని నిపుణులు చెబుతున్నారు. 'ఎంత సమయం చదివాం' అన్నది ముఖ్యం కాకుండా 'ఎంత ఏకాగ్రతతో చదివాం' అన్నదే ముఖ్యంగా విద్యార్థులు భావిస్తే పరీక్షల్లో మంచి మార్కులు రావడమే పెద్ద కష్టం కాకపోవచ్చని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

బట్టీ చదువులు వద్దు

మార్కులు, ర్యాంకుల వేటలో పడిన పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులతో బట్టీ చదువులు చేయిస్తున్నారు. అయితే ఇది అంత సరైన పద్ధతి కాదని నిపుణులు చెబుతున్నారు. చాలామంది విద్యార్థులు అర్థం చేసుకుని కాకుండా.. బట్టీ పట్టి సాగిస్తున్న చదువులు ఉత్తమ ఫలితాలు ఇవ్వడం లేదు. అర్థం చేసుకుని చదివితే మంచి ఫలితాలు సునాయాసంగా వచ్చేస్తాయి. ఇందు కోసం కొన్ని పద్ధతులు పాటిస్తే సరిపోతుంది. ఇందుకోసం ఎబిసిడి పద్ధతులను పాటించాలి. చదువులో ఏర్పరుచుకునే క్రమశిక్షణ విజయానికి నాంది, ప్రణాళిక ప్రకారం చదవడం అభివృద్ధికి దోహదం చేస్తుంది. ముఖ్యంగా విజయానికి కావాల్సిన అన్ని అంశాలను సమకూర్చుకోవాలి. చక్కని స్వభావం కలిగి ఉండడం అన్నిటికంటే ముఖ్యమైంది. విజయం, అపజయం రెండింటినీ సమానంగా స్వీకరించాలి. పరీక్షల సమయంలో మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలి. చదువు, పరీక్షలు మినహా అనవసర విషయాలను పట్టించుకోకపోవడం మంచిది.

వీటికి దూరంగా ఉందాం..

పరీక్షల సమయంలో విద్యార్థులకు చేటు చేసే ఈ కింద వాటికి కొద్ది రోజులు దూరంగా ఉండాలని విద్యారంగ నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఇంటర్నెట్, చాటింగ్, సినిమాలు, క్రికెట్ ఫీవర్, కేబుల్ టీవీ, సెల్ఫోన్లకు దూరంగా ఉండాలి.

ప్రవర్తన అనేది చాలా ముఖ్యమైనది...

ఎవరు.. ఎక్కడ.. ఏ ప్రదేశంలో ఉన్నా నిర్మలంగా, మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలి. భావ వ్యక్తీకరణ చాలా ముఖ్యం. 'నోరు మంచిది అయితే ఊరు మంచిది' అవుతుందన్నది ఎప్పటికీ మరువరాదు. క్రమశిక్షణ వ్యక్తి విజయానికి ఉత్తమ సోపానం, ఇది మూడు రకాలుగా ఉంటుంది. ఎవరికి వారు వ్యక్తిగత క్రమ శిక్షణ కలిగి ఉండడం అవసరం. ఉదయం లేచింది మొదలు పడుకునే వరకు అన్ని చర్యలు క్రమ పద్ధతిలో ఉండాలి. ఒక వ్యక్తి ఉన్నతికి సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉంటుంది. సామాజిక సేవ గురించి ఎవరూ మరువరాదు.

ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక అనుబంధం-2025